RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 219 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 11, డిసెంబర్ 2022

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

క్రీడాపోటీలను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

5లో



Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# కొత్త కొలువులు 7029

- పోలీసు, ఆర్ అండ్ బీ, గురుకులాలకు మంజూరు
- పోలీసు శాఖలో 3,966.. ఆర్ అండ్ బీలో 472
- జ్యోతిబాపూలే గురుకులాల్లో 2,591 కొలువులు
- నార్కోటిక్స్, సైబర్ సేఫ్టీ విభాగాల్లో కొత్త పోస్టులు
- కొలువుల తర్వాత.. అభివృద్ధి పనులకు ప్రాధాన్యం
- 80 అంశాల ఎజెండా.. 60 ఈ రెండింటికే
- రహదారుల పనులకు రూ.2,500 కోట్లు
- క్యాబినెట్ ఆమోదం.. 5 గంటల పాటు సుదీర్ఘ భేటీ
- సాధారణ ఎన్నికలేనా!
- క్యాబినెట్ భేటీలో కేసీఆర్ వ్యాఖ్యల మర్మం ఇదేనా?
- వానాకాలం వచ్చేలోపే రోడ్ల నిర్మాణం
- పూర్తిచేయాలని, ఆ తర్వాత ఎన్నికలన్న సీఎం
- సంక్షేమ పథకాలపై మంత్రివర్గంలో జరగని చర్చ

**హైదరాబాద్, డిసెంబరు 10(ప్రజామంటలు):** రాష్ట్రంలో పోలీసు, ఆర్అండ్‌బీ శాఖలు, జ్యోతిబా పూలే గురుకులాల్లో 7,029 కొత్త కొలువులకు మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. వివిధ కేటగిరీల్లో ఈ కొత్త పోస్టుల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయా శాఖలను ఆదేశించింది. రోడ్లు, భవనాల శాఖ(ఆర్అండ్‌బీ) పని విస్తృతి పెరుగుతోందని పేర్కొంటూ.. ఆ శాఖలో వికేంద్రీకరణ, పునర్వ్యవస్థీకరణకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఆ శాఖ ఇంజనీర్లకు కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం, రహదారుల అభివృద్ధి పనులు, వైపరీత్యాల సమయంలో దెబ్బతినే రోడ్ల తక్షణ మరమ్మతులకు రూ.2,500 కోట్ల మేర నిధుల విడుదలను ఆమోదించింది. ఆయా పనుల విషయంలో ఆర్అండ్‌బీ ఇంజనీర్లు చేసే ఖర్చు పరిధిని పెంచింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో 80 అంశాలతో కూడిన ఎజెండాపై సుమారు ఐదు గంటల పాటు చర్చించారు. పోలీసు శాఖను మరింత బలోపేతం చేయాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. సాంకేతికతకు అనుగుణంగా.. కొత్త పోస్టులకు అవకాశం కల్పించింది. డ్రగ్స్ నేరాలను అరికట్టడానికి ఇప్పటికే ప్రభుత్వం పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, తెలంగాణ సైబర్ సేఫ్టీ బ్యూరో పరిధిలో 3,966 కొత్త పోస్టులను ఏర్పాటు చేసే నిర్ణయాన్ని ఆమోదించింది. ఇందుకు సంబంధించి నియామక ప్రక్రియను ప్రారంభించాలని హోంశాఖను ఆదేశించింది. పోలీసు వ్యవస్థను మరింత మెరుగు పరిచేందుకు కొత్త పోలీసస్టేషన్లు, సర్కిళ్లు, డివిజన్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రోడ్లు భవనాల శాఖలో 472 కొత్త పోస్టులను ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి కూడా ఆమోదముద్ర వేసింది. వీటిల్లో 3 చీఫ్ ఇంజనీర్, 12 సూపరిండెంటెంట్ ఇంజనీర్, 13 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 102 డీఈఈ, 163 ఏఈఈ, 28 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులతో పాటు.. పలు టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బంది పోస్టులున్నాయి. వీటికి సంబంధించి నియామక ప్రక్రియను వెంటనే చేపట్టాలని రోడ్లు-భవనాల శాఖను ఆదేశించింది. ఈ శాఖలో సత్వరమే పదోన్నతుల ప్రక్రియను కూడా పూర్తి చేయాలని సూచించింది. బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకులాల్లో కొత్తగా 2,591 పోస్టుల ప్రతిపాదనకు క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా ప్రారంభించిన 4 జూనియర్ కాలేజీలు, 15 డిగ్రీ కాలేజీలు, 33 రెసిడెన్షియల్ పాఠశాలల్లో

మిగతా... 2లో



# గర్జించిన ఇషాన్ కిషన్

- మూడో వన్డేలో విరుచుకుపడ్డ భారత్ బ్యాటర్లు
- చిట్టగాంగ్ స్టేడియంలో వరదలా పారిన 409 పరుగులు
- ఇషన్ కిషన్ డబుల్ సెంచరీ..విరాట్ కోహ్లీ సెంచరీ నమోదు
- 131 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించిన ఇషాన్
- 91 బంతుల్లో 113 పరుగులు చేసిన విరాట్

**చిట్టగాంగ్,డిసెంబర్10:** బంగ్లాదేశ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో




వరుసగా రెండు పరాజయాలు చవిచూసిన టీమిండియా గాయపడిన సింహంలా గర్జించింది. చిట్టగాంగ్ స్టేడియంలో పరుగుల వరద పారించింది. ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీ, విరాట్ కోహ్లీ సెంచరీతో మైదానం

మిగతా... 2లో

## హిమాచల్ సిఎం అభ్యర్థిగా సుఖ్వీందర్ సుఖా

ఎంపిక చేసిన అధిష్టానం

**సిమ్లా,డిసెంబర్10(ప్రజామంటలు):** హిమాచల్ ప్రదేశ్ కాబోయే సీఎం ఎవరనేది తేలిపోయింది. పార్టీ సీనియర్ నేత, హిమాచల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుఖ్వీందర్ సింగ్ సుఖూను ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో సుఖ్వీందర్ పేరును సీఎం అభ్యర్థిగా ప్రకటించనున్నారు. ఆదివారం సీఎంగా సుఖ్వీందర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అతను రాష్ట్రంలోని నాదౌన్ అసెంబ్లీ స్థానం నుంచి గెలిచారు.



## అవకాశాలే హద్దుగా సాగాలి

- పోటీపడితే దక్కని అవకాశం లేదు
- బాసర ట్రిపుల్ ఐటి స్నాతకోత్సవంలో మంత్రి కెటిఆర్
- మంత్రులతో కలసి పట్టాలు అందించిన కెటిఆర్
- మౌలిక వసతుల కల్పనకు హరోమారు హామీ
- గతంలో ఇచ్చిన హామీలపై అధికారులను నిలదీసిన మంత్రి

**బాసర,డిసెబర్10(ప్రజామంటలు):** సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదువ లేదని మంత్రి కేటీఆర్ అన్నారు. విద్యార్థులు సృజనతో ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రపంచంతో పోటీపడగలిగే సత్తా సంతరించుకోగలిగితే ఆపగలిగేవారు ఉండరని చెప్పారు. కంప్యూటర్లే మానవ మేథస్సును అధ్యయనం చేస్తున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్ కీలక పాత్రపోషిస్తున్నాయని చెప్పారు. నిర్మల్ జిల్లాబాసర ట్రిపుల్ ఐటీ ఐదో స్నాతకోత్సవానికి మంత్రులు సబితా ఇంద్రారెడ్డి,

మిగతా... 2లో



## జిల్లాల్లో భారీ వర్షాలకు అతలాకుతలం

- తమిళనాడులో మాండూస్ తుపాను బీభత్సం
- నేలకూలిన చెట్లు..నీట మునిగిన కాలనీలు
- పలు విమానాలను రద్దు చేసిన సంస్థ

**చెన్నై, డిసెంబర్ 10 (ప్రజా మంటలు):** తమిళనాడులో మాండూస్ తుపాను బీభత్సం సృష్టిస్తోంది. చెన్నై సహా పది జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. కాశిమేడు దగ్గర అలల ఉధృతి భీకరంగా ఉంది. మత్స్యకారుల బోట్లు ధ్వంసం అయ్యాయి. పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు కుప్పకూలాయి. గోడలు కూలి వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఇప్పటి వరకు తుపాను కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. చెన్నై విమానాశ్రయం నుంచి అన్ని విమానాలను రద్దు చేశారు. మరోవైపు అధికారులు, సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. మాండూస్ తుపాన్ మహాబలిపురం దగ్గర తీరం దాటింది. చెన్నై సహా

మిగతా... 2లో



## సింగరేణి ప్రైవేటీకరణపై దుష్ప్రచారం

- అధికార పార్టీ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- ఓయూ పాఠశాలలో టాయ్‌లెట్ క్లీనర్స్ అందచేత

**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):** సింగ రేణిని ప్రైవేటీకరించే అధికారం కేంద్రానికి లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరసారి స్పష్టం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని .. ప్రధాని మోడీ కూడా సింగరేణిప ప్రైవేటీకరణపై క్లారిటీ ఇచ్చారన్నారు. సింగరేణిని ప్రైవేటీకరిస్తున్నారని కేసీఆర్ కుటుంబం విష ప్రచారం చేస్తుందని ఆరోపించారు. శనివారం పార్టీ కార్యలయంలో ఆయన మిడియాతో మాట్లాడుతూ..బీజేపీని

మిగతా... 2లో



## సిఎం కెసిఆర్ ఓ నియంత

- బిఆర్ఎస్ కార్యకర్తల్లా పోలీసులు
- కారణం లేకుండానే అరెస్ట్ చేస్తారా
- భయంతోనే పాదయాత్రను అడ్డుకున్నారు
- ఇంట్లోనే దీక్షకు దిగిన వైఎస్ షర్మిల
- పాదయాత్రకు అనుమతి ఇచ్చేవరకు దీక్ష చేస్తానని వెల్లడి


**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కారణం లేకుండానే తమ కార్యకర్తలను అరెస్ట్ చేశారన్నారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం లూటీ చేస్తోందని ఆరోపించారు.



తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారన్నారు. తనపై వ్యక్తిగత దూషణలు చేస్తోంది టీఆర్ఎస్ నేతలన్నారు. మేము బాధితులమైతే.. మా పైనే కేసులు పెడుతున్నారు. ఇప్పటికైనా మాపై కర్ఫ్యూ ఎత్తివేసి పాదయాత్రకు అనుమతివ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. పోలీసులు తమపై ఎందుకంత కక్షగట్టారని ప్రశ్నించారు. కారణం లేకుండానే తమ పార్టీ కార్యకర్తలను అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా పనిచేసేవాళ్లపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. టీఆర్ఎస్ కార్యకర్తల్లా పోలీసులను కేసీఆర్ వాడుకుంటున్నారని

మిగతా... 2లో

## ప్రజానాడి




## కెసిఆర్ పన్నాగాలను ప్రజలు నమ్మరు

- మరోమారు తెలంగాణ సెంటిమెంట్
- బిఆర్ఎస్ ఆవిర్భావ సభ ఓ ఫ్లాఫ్ షో
- వచ్చిన వారంతా ప్రీపెయిడ్ మాస్టర్లే
- బాసార, వేములవాడలకు ఇచ్చిన హామీలేవీ
- పాదయాత్రలో మండిపడ్డ బండి సంజయ్

**జగిత్యాల,డిసెంబర్10(ప్రజామంటలు):** బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు వెళ్లిన ఇతర రాష్ట్రాల నేతలంతా ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ వ్యక్తులంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమం టీఆర్ఎస్ సంతాప సభలా ఉందన్నారు. తమ కూతురుని అరెస్ట్ చేస్తారనే భయంతో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి కేసీఆర్ లబ్ది పొందాలనుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్ చెల్లని రూపాయిగా మారారని,

మిగతా... 2లో



## శబరి యాత్రికులకు ఆర్టీసీ వెసలుబాటు

ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఛైర్మన్ ప్రకటన

**హైదరాబాద్, డిసెంబర్ 10 (ప్రజామంటలు):** టీఎస్ ఆర్టీసీ సంస్థ అయ్యప్ప స్వామి భక్తులకు శుభవార్త వినిపించింది. డిసెంబర్, జనవరి నెలలో అయ్యప్ప స్వామి భక్తులు పవిత్ర మాల ధారణతో



అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి శబరిమల వెళ్లి రావడం ఆనవాయితీగా వస్తుంది. అయ్యప్ప స్వామి భక్తులు ప్రైవేటు సంస్థల బస్సులను ఆశ్రయించి నష్టపోకుండా, రాయితీపై ఆర్టీసీ ప్రత్యేక

మిగతా... 2లో

# జిల్లాల్లో భారీ వర్షాలకు అతలాకుతలం



(మొదటి పేజీ తరువాయి)

పది జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని చెట్లు నెలకూలాయి. విమానాశ్రయం నుంచి అన్ని విమానాలు రద్దు చేశారు. మహాబలి పురం వెళ్లే ఈసీఆర్ రోడ్డులో ఆంక్షలు విధించారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేశారు అధికారులు. కాంచీపురం, చెంగల్పట్టు, విల్లు పురంతో పాటు పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు, మరో 26 జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. చెన్నైతో పాటు పలు జిల్లాల్లో పెనుగాలులతో చెట్లు విరిగిపడ్డాయి. చెన్నైతోపాటు 5 ప్రభావిత జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. మాండస్ తుఫాన్ ప్రభావంతో నరసాపురం తీరం వెంబడి పెను గాలులు, చిరు జల్లులు కురుస్తున్నాయి. సము ద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తుఫాన్ ప్రభావంతో మత్స్యకారులను వేటకు వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో వేట పడవలు, బోట్లు తిరిగి తీరానికి చేరుకున్నాయి. తమిళనాడుతో పాటు ఏపీలోని పలు ప్రాంతాల్లో బీభత్సం సృష్టిస్తోంది. సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. పెనుగాలుల ధాటికి తీరంలో మత్స్యకారుల బోట్లు ధ్వంస మయ్యాయి. ఇప్పటివరకు తుఫాన్ కారణంగా నలుగురు మృతి చెందారు.

చెన్నైలో పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు సైతం నేల కూలాయి. చెట్లు, గోడలు కూలి పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. చెన్నై సిటీలోనే 400లకు పైగా భారీ వృక్షాలు కూలినట్టు తెలుస్తోంది. తుఫాన్ ప్రభావంతో చెన్నై విమానాశ్రయం నుంచి అన్ని విమానాలు రద్దు చేశారు. మహాబలిపురం వెళ్లే ఈసీఆర్ రోడ్డులో ఆంక్షలు విధించారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఒంగోలు, సింగరాయకొండ, జరుగుమల్లి, కొత్త పట్నం, నాగులుప్పలపాడు మండలాల్లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఎన్ డి ఆర్ ఎఫ్ , ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు తుపాను సహాయక చర్యలు చేపట్టానికి సిద్ధంగా ఉన్నారు. ముందు జాగ్రత్తగా చిత్తూరులోని 4 మండలాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది జిల్లా యంత్రాంగం. 169 మందిని పునరావాస కేంద్రాలకు తరలించింది. నగిరి రూరల్ లో 59 మంది, నగరి అర్బన్ 50 మంది, పాలసముద్రంలో 50 మంది, విజయపురం 10 మంది పునరావాస కేంద్రాల్లో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. వీరికి భోజనం తదితర సౌకర్యాలు ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. తమిళనాడులో ని పలు ప్రాంతాల్లో అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ప్రజా రవాణా స్తంభించింది. అలాగే 10 విమానాలు రద్దయ్యాయి. కాగా తీరం దాటే సమయంలో 65 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న రెండురోజులు దక్షిణకోస్తాలోని ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రాయలసీమలోని చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, పలుచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు రాష్ట్ర విపత్తుల సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




## సింగరేణి ప్రైవేటీకరణపై దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ఆదరించడాన్ని కేసీఆర్ సహించలేకపోతున్నారని అన్నారు. ఏ రాష్ట్రంపై కేంద్రానికి వివక్ష ఉండదన్నారు. బొగ్గు గనులను బహిరంగ వేలం ద్వారనే కేటాయిస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. యూపీఏ హయాంలో బొగ్గుగనుల కేటాయింపుల్లో చాలా కుంభకోణాలు జరిగాయని.. వాటన్నింటిని నరేంద్రమోడీ ప్రక్షాళన చేశారన్నారు. తెలంగాణకు ఇవ్వకుండా గుజరాత్ కు బొగ్గగనులు కేటాయిస్తున్నారని టీఆర్ఎస్ ప్రచారం చేస్తుందన్నారు. ఏ ఒక్క కోల్ బ్లాక్‌ను ఇష్టానుసారంగా కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఏ రాష్ట్రంలోనైనా పారదర్శకంగా బొగ్గుగనుల వేలం జరుగు తుందన్నారు. దీనిపై గతంలోనే క్లారిటీ ఇచ్చామన్నారు. అయినా కావాలనే దుష్ప్రచారం చేస్తూ కార్మికుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు ఓయూ ప్రభుత్వ పాఠశాలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సందర్శించారు. హై ప్రెషర్ టాయిలెట్ క్లీనింగ్ మిషన్స్‌ను ఆయన పంపిణీ చేశారు. ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిషన్ల పంపిణీ జరిగింది. క్లీనింగ్ మిషన్‌తో టాయిలెట్లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శుభ్రం చేశారు. రాజకీయా లకు అతీతంగా ప్రభుత్వ స్కూళ్లను పటిష్టం చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలపై దృష్టిసారిం చాలన్నారు.

## శబరి యాత్రికులకు ఆర్టీసీ వెసలుబాటు

(మొదటి పేజీ తరువాయి)

బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రకటించారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లతో కూడిన బస్సుల్లో సురక్షితంగా ప్రయాణం చేయొచ్చని పేర్కొన్నారు. ఎలాంటి డిపాజిట్ లేకుండా 10 శాతం రాయితీపై సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇద్దరు గురుస్వాములు, ఇద్దరు వంట వారికి, 12 సంవత్సరాలు లోబడిన మణికంఠ స్వాములు, ఒక అటెండర్‌కు ఉచితంగా ప్రయాణం కల్పిస్తామన్నారు. శబరి మల యాత్ర బస్సును బుకింగ్ చేసిన గురుస్వామికి కూడా ప్రయాణం ఉచితంగా ఇస్తామన్నారు. ఈ ప్రత్యేక బస్సులను అయ్యప్ప స్వాములు కోరుకున్న ప్రదేశం నుంచి దర్శించవలసిన పుణ్యక్షేత్రాల వరకు నడుపబడును. టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు సీట్ రిజర్వేషన్ కొరకు, శబరిమల యాత్రకు కావలసిన ఆర్టీసీ బస్ అద్దె బుకింగ్‌ల కొరకు వెబ్‌సైట్లో సంప్రదించ వచ్చన్నారు.

## ట్రాక్టర్‌తో పొలం దున్నిన బండి

**జగిత్యాల,డిసెంబర్10:** ట్రాకటర్‌తో ఓ రైతు పొలం దున్ని సంజయ్ తన నైపుణ్యాన్ని చాటారు. ఇలా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఓ రైతు కోరికను నెరవేర్చారు. జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఐలాపుర్ లో బండి సంజయ్ పాదయాత్ర కొనసాగుతోంది. ఈ క్రమంలో



ఐలాపూర్ గ్రామ సమీపంలో బండి సంజయ్ పాదయాత్ర చేస్తుండగా.. ఆయనను చూసి రైతు తన పొలంలో ట్రాక్టర్ తో దుక్కి దున్నాల్సిందిగా కోరాడు. రైతు కోరిక మేరకు బండి సంజయ్ ట్రాక్టర్ ఎక్కి దుక్కిదున్నారు. అనంతరం ఆయన తన పాదయాత్రను కొనసాగించారు. ఈ పాదయాత్రలో జనం భారీగా పాల్గొన్నారు. అనంతరం ఐలాపూర్ లో నిర్వహించిన రోడ్ షోలో బండి సంజయ్ మాట్లాడారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు కేసీఆర్ నయాపైసా ఇవ్వలేదంటూ ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లోని సర్పంచులు తమ ఆస్తులను అమ్ముకుని అడుక్కునే దుస్థితి ఏర్పడిందన్నారు. నిధులు మంజూరు చేయకుండా గ్రామాలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కోరుట్ల మండలం యూసఫ్ నగర్ నుంచి ప్రారంభమైన బండి సంజయ్ ప్రజా సంగ్రామ పాదయాత్ర 13వ రోజుకు చేరింది.

# కెసిఆర్ పన్నాగాలను ప్రజలు నమ్మరు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ముఖం చూసి ఓట్లేసే రోజులు పోయాయని చెప్పారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలా పూర్‌లో నిర్వహించిన పాదయాత్ర రోడ్ షోలో బండి సంజయ్ మాట్లాడారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు కేసీఆర్ నయాపైసా ఇవ్వలే దంటూ మండిపడ్డారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లోని సర్పంచులు తమ ఆస్తులను అమ్ముకుని అడుక్కునే దుస్థితి ఏర్పడిందన్నారు. నిధులు మంజూరు చేయకుండా గ్రామాలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి అవకాశమిస్తే పేదోళ్ల రాజ్యం తీసుకొస్తామ న్నారు. సీఎం కేసీఆర్ ఐలాపూర్ గ్రామాన్ని మండ లంగా ప్రకటించాడా..? ఇక్కడి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చాయా..? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఐలాపూర్ గ్రామస్తులు చాలా చైతన్య వంతులన్నారు. దేశ పర్యటనల పేరుతో కేసీఆర్ అటే వెళ్తారని, ఇక తిరిగిరాడంటూ వ్యాఖ్యానిం చారు. పద్మశాలీలకు ఖాదీబోర్డు చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఏడాది నుంచి ప్రజల కోసమే తాను పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. నిరుపేదల కష్టాలు, బాధలు తెలుసు కునేందుకే ప్రజా సంగ్రామ పాదయాత్ర చేపట్టానని వివరించారు. పాదయాత్రలో తాము తెలుసుకున్న



అన్ని అంశాలను రాబోయే ఎన్నికల్లో బీజేపీ మేనిఫెస్టోలో పొందుపరుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఎన్నికలు లేవని, తాము ఓట్ల కోసం రాలేద న్నారు. వేములవాడకు రూ.100 కోట్లు, బాసరకు రూ.120 కోట్లు ప్రకటించిన కేసీఆర్.. ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా..? అని బండి సంజయ్ ప్రశ్నించారు. కొండగట్టుకు రూ.100 కోట్లు ఇస్తామని ప్రకటించడం కూడా హాస్యాస్ప దమన్నారు. కొండగట్టుకు ఇంతవరకు వెళ్లని కేసీఆర్..అక్కడే కుర్చీ వేసుకుని రూ.100 కోట్ల పనులు చేయిస్తాడా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ సభకు గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థు లను తరలించారని, వారితో కుర్చీలు మోయిం చడంతో పాటు అన్ని పనులు చేయించారని ఆరో పించారు. గత ఎనిమిదేళ్లలో నష్టపోయిన ఏ ఒక్క రైతుకైనా నష్టపరిహారం చెల్లించారా..? అని ప్రశ్నిం చారు. రైతులకు రుణమాఫీ చేయడం లేదన్నారు. పంజాబ్ లో కేసీఆర్ రైతులకు ఇచ్చిన చెక్కులు చెల్లని పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5 లక్షల కోట్ల అప్పుల కుప్పగా కేసీఆర్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. ఎరువులపై రైతులకు కేంద్రమే సబ్సిడీ ఇస్తోందన్నారు. రైతు బంధు పేరుతో రైతులకు అన్ని సబ్సిడీలను కేసీఆర్ నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలు పుట్టి..పెరిగి పెద్దగవుతున్నా కూడా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అర్హులకు రావడం లేద న్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేస్తేనే పంచాయ తీలకు నిధులు ఇస్తానన్న కేసీఆర్... ఇప్పటికీ ఒక్క రూపాయి విడుదల చేయలేదన్నారు. సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. ఐలాపూర్ గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ పథకాల కింద భారీగా నిధులను మంజూరు చేశామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్న నిధులతో కేసీఆర్ తన ఫోటో పెట్టుకుని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపిం చారు. కేంద్ర ప్రభుత్వమే వరి ధాన్యం సేకరిస్తోం దని బండి సంజయ్ చెప్పారు. సన్న వడ్లు.. దొడ్డు వడ్లు అంటూ కేసీఆర్ రైతులను ఆగం చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఫ్రీ కరెంటు ఇస్తున్నారా..? అని ప్రశ్నించారు. డిస్కంలు రూ.60 వేల కోట్ల నష్టాల్లో ఉన్నాయని చెప్పారు.

ఒడిస్కంలకు ప్రభుత్వ కార్యాలయాల నుంచి చెల్లించాల్సిన బిల్లులే రూ.18 వేల కోట్లు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ఏ ఒక్క గ్రామానికైనా 24 గంటల కరెంట్ ఇచ్చినట్టయితే, తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని బండి సంజయ్ సవాల్ విసిరారు. ఒకవేళ ఇవ్వకుంటే కేసీఆర్ రాజకీయ సన్యాసం తీసుకుంటారా..? అని ప్రశ్నించారు.

## కొత్త కొలువులు 7029

(మొదటి పేజీ తరువాయి)

బోధన, బోధనేతర విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేస్తారు.

**రోడ్ల విస్తరణకు రూ. 1,865 కోట్లు**

కొలువులతోపాటు.. ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. రోడ్లు-భవనాల శాఖలో అధికార వికేంద్రీకరణకు ఓకే చెప్పింది. ఇందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను పెంచాలనే ప్రతిపాదనలకు సుముఖత వ్యక్తం చేసింది. రోడ్లు-భవనాలు, ఎలక్ట్రికల్, జాతీయ రహదారుల విభాగాల్లో 3 చీఫ్ ఇంజనీర్, 10 సర్కిల్, 13 డివిజన్, 79 సబ్-డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశించింది. ఒక్క రోడ్ల విస్తరణకే రూ.1,865 కోట్ల కేటాయింపునకు క్యాబినెట్ పచ్చజెండా ఊపింది.కాలానుగుణంగా చేపట్టే రోడ్ల మరమ్మతులు(పీరియాడిక్ రెన్యూవల్స్)కు ఈ మొత్తాన్ని కేటాయిస్తారు.

ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలతో రోడ్లు తెగిపోవడం.. కొట్టుకుపోవడం వంటి ఘటనలు జరిగితే.. వెనువెంటనే మరమ్మతులు చేసేలా రూ. 635 కోట్లను కేటాయించింది. ఇందుకోసం డీఈఈ నుంచి చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారులు పైనుంచి ఆదేశాల కోసం ఎదురుచూడకుండా.. స్వతంత్రంగా మరమ్మతుల నిర్ణయాలు తీసుకునేలా ఖర్చు పరిమితిని పెంచింది.

## సీఎం కెసిఆర్ ఓ నియంత

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. పాదయాత్రకు పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆమె తననివాసంవద్ద ఆమరణ దీక్షను చేపట్టారు. సీఎం కేసీఆర్ ప్రశ్నించే గొంతులకు సంకెళ్లు వేస్తున్నారని షర్మిల ఆరోపించారు. తాలిబన్‌లకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారన్నారు. అవినీతి, అక్ర మాలను ఎత్తిచూపినందుకే తమను నిర్బంధాలకు గురిచేస్తున్నారని చెప్పారు. ఇచ్చిన ఒక్క ఒక్కహామీని నెరవేర్చలేదని.. కరప్షన్ కోసమే కాళేశ్వరం కట్టారని విమర్శించారు. బిడ్డ లిక్కర్, కొడుకు ల్యాండ్ మాఫియాకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్‌లో ఉన్నది అవినీతి, స్వార్థపరులన్నారు. మిగుల బడ్జెట్ రాష్ట్రాన్ని 4లక్షల అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బంగారు తెలంగాణలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరు బాగుపడలేదన్నారు. తెలంగాణను దోచుకోవడం అయి పోయింది కాబట్టే దేశాన్ని దోచుకోవడానికి బయలుదేరాడని విమ ర్శించారు. తాము ఎవరిపై వ్యక్తిగత దూషణలు చేయలేదని.. టీఆర్ఎస్ నాయకులే వ్యక్తిగత దూషణలకు దిగారని ఆరోపించారు. తాను చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించి షర్మిల.. అన్నంత పని చేశారు. ఉదయం నుంచి ఆమరణ నిరా హార దీక్ష చేపట్టారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తునందుకే తన పాదయాత్రకు అనుమతి ఇవ్వడంలేదని ఆరోపించారు. పాద యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే యాత్రను అడ్డుకున్నారన్నారని వైఎస్ షర్మిల అన్నారు. నిన్న ప్రజా ప్రస్థాన పాదయాత్రకు అనుమతి నిరాకరించడంపై షర్మిల నిరసన వ్యక్తం చేస్తూ ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహం ముందు ఆమె దీక్షకు దిగిన విషయం తెలిసిందే. దాంతో ఆమెను పోలీసులు అరెస్ట్ చేసి లోటస్ పాండ్ కు తరలించారు. లోటస్ పాండ్ వద్ద నిరవధిక దీక్ష చేపట్టిన వైఎస్ షర్మిల వద్దకు అర్ధరాత్రి సమయంలో పార్టీ మద్దతుదారుడు పెట్రోల్ బాటిల్ తో హల్చల్ చేసాడు. వైఎస్ షర్మిల పాదయాత్రకు పోలీసులు ఎందుకు అనుమతి ఇవ్వడంలేదని ప్రశ్నించారు. నిరవధిక దీక్షను పోలీసులు అనుకుంటున్నారని తన పార్టీ నాయకులు కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. హైకోర్టు అనుమతినిచ్చినా పోలీసులు అడ్డుకుంటున్నారు. ఇదేం పాలన, ఇదెక్కడి ప్రజాస్వామ్యం అంటూ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. పాదయాత్రకు అనుమతినివ్వాలి.. కార్యకర్తల్ని వదిలిపెట్టాలి.. ఈ రెండే వైఎస్ షర్మిల డిమాండ్లు. వీటిపై ప్రభుత్వం దిగొచ్చేదాకా దీక్ష విరమించబోనని అన్నారు.

# అవకాశాలే హద్దుగా సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్, ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పుస్తకాల్లో చదువుకున్న చదువుకు ప్రయోగాత్మక విద్య తోడైతే ఫలితాలు దక్కుతాయని వెల్లడించారు. విద్యాలయాలను పరిశ్రమలతో అనుసంధానించాలని సూచించారు. వర్సిటీలు డిజైనింగ్ కోర్సులకు రూపకల్పన చేయాలన్నారు. ఉన్నత విద్యాలయాల్లో మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఆర్జీయూకేటీలో 2,200 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్నామని అన్నారు. పీ1, పీ2లో



1500 మంది విద్యార్థుకు డెస్క్‌టాప్‌లు అందిస్తున్నామని చెప్పారు. ఆర్జీయూకేటీలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమని చెప్పారు. టీహబ్‌తో బాసర ట్రిపుల్ ఐటీ ఒప్పందం కుదుర్చుకుందని వెల్లడించారు. దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ శాటిలైట్ పంపింది హైదరాబాద్ టీ హబ్ కంపెనీయేనని గుర్తుచేశారు. పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మనం ఎదగాలని చెప్పారు. ఔత్సాహికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

తెలంగాణ విద్యాసంస్థలతో ప్రపంచ స్థాయి సంస్థలు ఒప్పందం కుదుర్చుకుంటున్నాయని తెలిపారు. అమెజాన్ లాంటి కంపెనీలు మన పిల్లలకు అత్యధిక జీతాలు ఇస్తున్నాయని చెప్పారు. విదేశీ విద్య కోసం రూ.20 లక్షలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. యూనివర్సిటీలో ఉన్న చెరువును బాగుచేయించే బాధ్యత తనదన్నారు. మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీళ్లు క్యాంపస్‌కు రావాలన్నారు. సైన్స్ బ్లాక్ ఏర్పాటుకు రూ.5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రత్యేక దవాఖాన ఏర్పాటు చేస్తామన్నారు. ట్రిపుల్ ఐటీకి ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తానన్నారు. బాసర ఆర్జీయూకేటీ అధికారులపై మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం ఏమైనా అంతరిక్ష సమస్యా అని నిలదీశారు. గతంలో తామిచ్చిన హామీల అమలు ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. బాసర ట్రిపుల్ ఐటీ ఐదో స్నాతకోత్సవానికి మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ అధికారులతో మంత్రులు సమావేశమయ్యారు. గత పర్యటన సందర్భంగా తామిచ్చిన హామీలు పురోగతిపై మంత్రి కేటీఆర్ అధికారులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో అధికారులు అలసత్వం ప్రదర్శించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. మెస్ కాంట్రాక్టర్‌ను ఇంకా ఎందుకు మార్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా ఓవరాక్షన్ చేస్తే పోలీసుల సాయం తీసుకోవాలని సూచించారు. ట్రిపుల్ ఐటీకి సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. అంతకుముందు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, యూనిఫాంలు అందజేశారు. హాస్టల్ బిల్డింగ్‌పై సోలార్ ప్లాంటును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అదేవిధంగా మంత్రుల సమక్షంలో టీహబ్ ప్రతినిధులు ఆర్జీయూకేటీ అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఇకపోతే బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, సానిటేషన్ విషయంలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటుందని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. మిషన్ భగీరథ ద్వారా యూనివర్సిటీకి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. క్యాంపస్ లో ప్రత్యేకంగా సోలార్ పవర్ గ్రిడ్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బాసర ట్రిపుల్ ఐటీలో 70 శాతం మంది అమ్మాయిలే చదువుతున్నారని..వారి కోసం 10 పడకల డెడికేటెడ్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అటు సైన్స్ బ్లాక్ కోసం రూ.5 కోట్లతో ఏర్పాటు చేస్తా మని.. ఇక్కడి చెరువును సుందరీకరిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. బాసర ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి రూ. 27 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. బాసర ట్రిపుల్ నిర్వహించిన స్నాతకోత్సవం మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. పలు గ్రూపుల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డిలతో కలిసి డిగ్రీ పట్టాలు అందజేశారు.

# గర్జించిన ఇషాన్ కిషన్

(మొదటి పేజీ తరువాయి)

సిక్స్‌లు, ఫోర్లతో మోత మోగించారు. ఈ ఇద్దరి భారీ భాగస్వామ్యంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. స్కోర్ చూస్తేనే బిత్తరపోయేంత టార్గెట్‌ను బంగ్లాదేశ్ ముందు నిలిపింది. ఇషాన్ కిషన్ తన కెరీర్‌లోనే నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. 131 బంతుల్లో 10 సిక్స్‌లు, 24 ఫోర్లతో 210 పరుగులు చేసి వన్డే కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీని నమోదు చేశాడు. విరాట్ కోహ్లీ కూడా 91 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 113 పరుగులు చేసి సెంచరీతో రాణించాడు. ఈ ఇద్దరూ అద్భుత ఇన్నింగ్స్‌తో టీమిండియాకు 323 పరుగులు అందించారు. అయితే కేవలం ఇద్దరు మాత్రమే రాణించగా మిగతా బ్యాటర్లు యధావిధిగానే తమ వైఫల్యాన్ని చూపారు. బంగ్లాతో జరుగుతున్న మూడో వన్డేలో భారత్ బ్యాటర్లు చెలరేగి బంగ్లా బౌలర్లను ఊచకోత కోశారు. బంగ్లాదేశ్ కు 410 పరుగుల భారీ టార్గెట్ ను నిర్దేశించింది. ఇషాన్ కిషన్ 210, విరాట్ కోహ్లీ 113 పరుగులతో రెచ్చిపోయారు. తర్వాత వచ్చిన వాషింగ్టన్ సుందర్ 37, అక్షర్ పటేల్ 20 పరుగులతో రాణించడంతో భారత్ 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 409 పరుగుల భారీ స్కోర్ చేసింది.



బంగ్లా బౌలర్లలో తాసిక్ అహ్మద్ 2, హోసెన్ 2, షకీబ్ అల్ హసన్ 2, హసన్ మిరాజ్, ముస్తఫిజర్ రహ్మాన్ లకు చెరో వికెట్ పడ్డాయి. బంగ్లాపై భారత్ కు ఇదే అత్యధిక స్కోర్. ఓవరాల్ గా వన్డేలో భారత్ 400 కు పైగా స్కోర్ చేయడం ఇది ఆరోసారి. ఇషాన్ కిషన్ కేవలం 126 బంతుల్లోనే కిషన్ ద్విశతకాన్ని నమోదు చేశాడు. ఇషాన్ ఇన్నింగ్స్‌లో 23 ఫోర్లు, 9 సిక్సర్లు ఉండటం విశేషం. అతను ఫోర్లు, సిక్సుల ద్వారానే 146 పరుగులు చేయడం గమనార్హం. 131 బంతుల్లో 210 పరుగులు(24 ఫోర్లు,10 సిక్సులు) చేసి ఔటయ్యాడు.

ఓపెనర్‌గా వచ్చిన ఇషాన్ కిషన్ బంగ్లా బౌలర్లను చితక్కొట్టాడు. ఎదుర్కొన్న మొదటి బంతి నుంచే బంగ్లా బౌలర్లపై బ్యాట్ ఝుళిపించాడు. ఫోర్లు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఇదే క్రమంలో 85 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఇందులో 15 ఫోర్లు, 2 సిక్సర్లున్నాయి. కోహ్లీతో కలిసి రెండో వికెట్ పడకుండా కాపాడాడు. మూడో వన్డేలో డబుల్ సెంచరీ చేసిన ఇషాన్ కిషన్...వరల్డ్ వైడ్‌గా డబుల్ సెంచరీ చేసిన 9వ క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు. భారత్ తరపున డబుల్ సెంచరీ చేసిన నాల్గో క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. వన్డేల్లో ఇప్పటి వరకు రోహిత్ శర్మ మూడు సార్లు డబుల్ సెంచరీ కొట్టాడు. ఆ తర్వాత భారత్ నుంచి వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండుల్కర్ ఒక్కోసారి డబుల్ సెంచరీ బాదారు. 2021లో అంతర్జాతీయ క్రికెట్?లోకి అరంగ్రేటం చేసిన ఇషాన్‌కు ఇదే మొదటి సెంచరీ.. ఇక ఇప్పటి వరకు 10 మ్యాచులు ఆడిన ఇషాన్...453 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధసెంచరీలతో పాటు..ఓ సెంచరీ ఉంది. ఇకపోతే మూడో వన్డేలో విరాట్ కోహ్లీ కూడా చెలరేగిపోయాడు. తన ఖాతాలో మరో సెంచరీ నమోదు చేసుకున్నాడు. బంగ్లా బౌలర్లకు చుక్కలు చూపిస్తూ ఆకాశమే హద్దుగా వీర విహారం చేశాడు. వన్డేల్లో 72వ సెంచరీ నమోదు చేశాడు. మైదానం నలువైపులా బౌండరీలు బాదాడు. 91 బంతుల్లో 113 పరుగులు చేసి ఔటయ్యాడు. అందులో రెండు సిక్స్‌లు, 11 ఫోర్లు ఉన్నాయి. 71వ సెంచరీ మార్కుని అందుకోవడానికి విరాట్ కోహ్లీకి మూడేండ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. ఆసియా కప్‌లో టీ20ల్లో 71వ శతకాన్ని అందుకున్న రన్ మెషిన్.. మూడు నెలల గ్యాప్‌లోనే వన్డేలో అద్భుతమైన సెంచరీ నమోదు చేశాడు. తొలి రెండు వన్డేల్లో సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరిన విరాట్ కోహ్లీ... బంగ్లాదేశ్‌తో జరుగుతున్న చివరి మ్యాచ్‌లో 85 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. విరాట్ కోహ్లీ 72వ సెంచరీ నమోదు చేయడంతో రికీ పాంటింగ్ నెలకొల్పిన 71 సెంచరీల రికార్డును అధిగమించేశాడు. సచిన్ టెండూల్కర్ ఒక్కడే 100 సెంచరీలతో విరాట్ కంటే ముందున్నాడు. వన్డేల్లో 44వ సెంచరీ నమోదు చేసిన విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ 49 సెంచరీల రికార్డుకు మరింత చేరువయ్యాడు. ఇకపోతే భారీ టార్గెట్‌ను ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఓపెనర్ అనాముల్ హక్ (8 రన్స్) వికెట్ కోల్పోయింది. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో అతను ఔట్ అయ్యాడు. నాలుగో ఓవర్ మొదటి బంతికి సిరాజ్ క్యాచ్ పట్టడంతో అనాముల్ పెవిలియన్ బాట పట్టాడు. దాంతో బంగ్లా ఓపెనర్లు లిట్టన్ దాస్, అనాముల్ ధాటిగా ఆడి శుభారంభం ఇవ్వాలనుకున్నారు. ఇద్దరూ నాలుగు ఓవర్లలో బౌండరీలు బాది 33 పరుగులు రాబట్టారు. అయితే, ప్రమాదకరంగా

### మాల మహానాడు

## బీమారం మండల అధ్యక్షులుగా నరేష్

**జగిత్యాల, డిసెంబర్ 10 (ప్రజామంటలు):** మాల మహానాడు బీమారం మండల అధ్యక్షులుగా బక్కురి నరేష్ ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి నియామక పత్రం అందజేశారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలో మాల మహానాడు విస్తరణలో భాగంగా కొత్త మండలమైన



బీమారంలో నరేష్ ను నియమించడం జరిగిందని శ్రీహరి పేర్కొన్నారు. మాలల హక్కుల పరిరక్షణ కోసం మాల మహానాడు విస్తరణపై దృష్టి సారించాలని శ్రీహరి సూచించారు. తన నియమకానికి కృషిచేసిన శ్రీహరితోపాటు ప్రతిఒక్కరికి నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల మహేష్, మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి, మండల అధ్యక్షురాలు అటుకుల సులోచన, జిల్లా యువజన అధ్యక్షులు కోడిపెల్లి విష్ణు, భీమారం మండల ఉపాధ్యక్షులు అజయ్, ప్రధాన కార్యదర్శి సుమన్, కార్యదర్శి రాజయ్య, కార్యవర్గ సభ్యులు దేవదాస్, రాజేందర్, శంకర్, రాజయ్య, పలాస రాజలింగం పాల్గొన్నారు.

### ఆపదలో అండగా

## ముఖ్యమంత్రి సహాయ నిధి

**ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు**

**మెట్ పల్లి డిసెంబర్ 10 (ప్రజామంటలు):** ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుంది అని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు




అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కరోనా సమయంలో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది లక్షల రూపాయలు ఖర్చు చేసుకున్న పట్టణానికి చెందిన జావిద్ ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రెండులక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే జావిద్ కు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల మాట్లాడుతూ.... అనారోగ్యంతో బాధపడుతు వైద్యం చేయించుకోలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమ్యూనిటీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా, ఎండి షాకీర్ సిద్దికి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్, సాదక్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

### టిఆర్ఎస్ పెట్టిన ప్రెస్ మీట్ ను

## ఖండించిన ఎంపిటిసి రాజేందర్

**మల్లాపూర్ డిసెంబర్ 10 (ప్రజా మంటలు):** పాదయాత్ర లో భాగంగా బండి సంజయ్ పై టిఆర్ఎస్ పెట్టిన ప్రెస్ మీట్ ను ఖండించిన రాఘవపేట్ ఎంపిటిసి అరే



రాజేందర్ టిఆర్ఎస్ నాయకులు ఎక్కడ ప్రెస్ మీట్ పెట్టాలో తెలియని మూరు?లు అని ఖండించారు. రాఘవపేట గ్రామ పంచాయతీలో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న అది గ్రామపంచాయతీ లేక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం అలాగే బండి సంజయ్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఒంటెద్దు పోకడ పోవద్దని బండి సంజయ్ గురించి మాట్లాడే స్థాయి మీది కాదు అని మరోసారి బండి సంజయ్ గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదు అని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు దేశెట్టి భూమేష్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేసెట్టి కిరణ్ సుదీ దేవేందర్, నత్తి లక్ష్మణ్, బండి గంగారెడ్డి సత్తన్న మరియు నాయకులు పాల్గొన్నారు.

### నూతన సీ.ఐ.ని కలిసిన

## మెట్ పల్లి రజక సంఘ సభ్యులు

**మెట్ పల్లి డిసెంబర్ 10 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణ నాలుగు రజక సంఘాల వారి ఆధ్వర్యంలో నూతనంగా మెట్ పల్లి పట్టణ పోలీస్ సీఐగా



లక్ష్మీనారాయణ వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి మెట్ పల్లి పట్టణ నాలుగు రజక సంఘ కుల సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... పోలీస్ వారి సహకారం ఎల్లవేళలా ఉంటుందని మాకు మీ సహకారం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు సంఘాల అధ్యక్షులు వన్నెల శశి, వడ్నాల లక్ష్మణ్, వన్నెల అంజయ్య, పుల్లూరి హంసయ్య, వన్నెల సాయిలు, పుల్లూరు చిన్న నరసయ్య, మైలారం లక్ష్మణ్, కలికోట వేణు, పుల్లూరి బుచ్చి రాజాం, వన్నెల లక్ష్మణ్ ,వన్నెల రాము , వడ్నాల నరసయ్య ,పిప్పర రాజ్ కుమార్, పిప్పర శేఖర్, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు..

### బిఆర్ఎస్ - కెసిఆర్ పై

# సామాజిక తత్వవేత్త బి.ఎస్.రాములు స్పందన

**హైద్రాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** ఎన్ని విభేదాలున్నా తెలంగాణా నుండి ఒక జాతీయ పార్టీ ఎదగడం ఆహ్వానించదగిన పరిణామం. దేశ వ్యాప్తంగా రాజకీయ సామాజిక సాంస్కృతిక పారిశ్రామిక ఆర్థిక మీడియా రంగాల్లో తెలంగాణా వారికి కొన్ని అవకాశాలు పెరుగుతాయి. ఇంత కాలం రెడ్లు, కమ్మలు రామోజీరావు, ఎన్టీఆర్ చంద్రబాబు వై.యస్. రాజశేఖర్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పగలిగినా (అప్పులు అవినీతి వెలమలు స్థిరీకరణ పక్కకు పెట్టి చూస్తే) బిఆర్ఎస్ తో కేజ్రీవాల్ ఆప్ పార్టీ వలెనే దేశానికి కొంత మేలు జరిగే అవకాశం ఉంది. 70 వేల టియంసీ ల నదులనీరు వృధా పోతున్న అంశంపై గొంతెత్తి దేశాన్ని ఆకర్షించాడు కెసిఆర్. కెసిఆర్ మేధస్సుతో ప్రణాళికా రచనలో కొత్త వివాదాల్లో కొత్త నినాదాల్లో (పీవీ నరసింహా రావు వలెనే) కెసిఆర్ ను మించిన వారు లేరు. అయితే ఇతరులు ఎదగడాన్ని ఓర్వలేని తనమే కెసిఆర్ ను పతనం చేస్తుంది. జాతీయ రాజకీయాల్లో అందరినీ దూరం చేసుకుంటుంది.

వెలమలు చిన్న రాజ్యాలు నిర్మించారే గానీ భూస్వాములుగా దొరలుగా అపకీర్తి మూటగ ట్టుకున్న డిఎన్ఏ వారసులు! వీరు ఎన్నడూ సామ్రాజ్యాలు, నిర్మించలేదు. సాధారణంగా వీరు సామంత రాజులు. అందువల్ల వారు తమ కోసం ఫెడరలిజం కోరుతారు. కానీ ఇతరుల పట్ల ఫెడరలిజాన్ని భరించ లేరు, ఆచరించ లేరు.

డిఎన్ఏ రీత్యా వెలమలు ఫ్యాక్షనిస్టులే !

విశాల సాహిత్య సామాజిక సాంస్కృతిక వైవిధ్యమైన రాజకీయ ఆర్థిక అంతర్జాతీయ పరిణామాల్లో ప్రయోజనాలే బీజేపీలా బీయస్పీలా యం.ఐ.యం. లా ఫ్యాక్షనిజమే ఉంటుంది తప్ప జనతా పార్టీ, జనతా దళ్, సోషలిస్టు పార్టీలా సమగ్ర ఫెడరల్ నాయతత్వం సాధ్యం కాదు. కెసిఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టిన తర్వాతే ఈటల రాజేందర్ మీద వేటు వేసాడు. ఎన్ని పైకి చెప్పినా అసూయా పరుడు, ఉన్నత విద్యకు వ్యతిరేకి. కులాలవారీగా చీల్చి బీసీలను బీసీ సామాజిక వర్గంగా ఒక్కటి కాకుండా చేయడం ఎలానో ఎనిమిదేండ్ల అనుభవం సంపాదించాడు కెసిఆర్. బీసీలు 54 శాతం ఉన్నా బీసీల పద్దు పేరిట.సగం బడ్జెట్ కాదు గదా పది శాతం కూడా కెటాయించడం , ఖర్చు పెట్టడం జరగలేదు. యూనివర్సిటీ లు కొత్త కోర్సులు లేక, ప్రొఫెసర్లు లేక, నియామకాలు లేక , మూలబడుతున్నాయి. చదువుకుంటే ఎదురు తిరుగుతారని,



ఉద్యోగాలు అడుగుతారని విద్యావ్యవస్థనే నిర్వీర్యం చేశారు. ఇలాంటి కెసిఆర్ బీసీలకు, మహిళలకు విద్యారంగానికి ఏదో చేస్తాడనుకోవడం భ్రమ. ఈటలను ముఖ్యమంత్రిని చేసి జాతీయ రాజకీయాల్లో కి వెల్తే ఉత్తరాది తోపాటు దేశం కేసీఆర్ కు బ్రహ్మ రథం పట్టేది. తనకొడుకైనందుకు ఒక కుర్రవాడిని ముఖ్యమంత్రి చేయాలని ఆరాటం పడ్డాడు. కాన్సీరాం, బాల్ థాకరే, సోనియాగాంధీలా పదవులు లేకుండా రాజకీయాలు నడపడం కెసిఆర్ తో కాని పని. ఈ మాట 15 ఏళ్ల క్రితమే రాసాను.

కాలం కలిసి వేస్తే కేసీఆర్ సాధించే విజయాలు ఎన్నో! జగిత్యాల అంగడి బజారులో అన్నా అన్నా అంటూ సంజీవరావుతో అంగడి గద్దె మీద ఆడుకున్న స్థాయినుంచి ఈ రాజకీయ సముద్రంలో అంచెలంచెలుగా ఎదిగి రావడం దానికదే గొప్ప విషయం. ఈ విషయంలో కులం విషయంలో తప్ప చాలా విషయాల్లో, ఎదుగుదలలో మోడీతో కెసిఆర్ కు అనేక పోలికలున్నాయి.

అయితే కాలం కలిసి రాక మాయావతి లాలూ ప్రసాద్ లాగే అవినీతి కత్తి మెడ మీద వేలాడుతుంటే రాజకీయ వేషధారణ మిగిలి తనను తాను తన ఆస్తులను ప్రతిష్టను కాపాడుకోవడానికి పరిమితమయ్యే రాజకీయాలు చేయడం కెసిఆర్ కు అనివార్యం . తన పాపులారిటీ దారుణంగా లోయల్లో పడ్డప్పుడల్లా భారత రాజ్యాంగంపై అవాకులు చవాకులు పేలి అందరి దృష్టిని ఆకర్షించి చివరకు భారత రాజ్యాంగాన్ని ఉద్యోగ వ్యవస్థను అనేక వ్యవస్థలను తన స్వార్థానికి అనువుగా ఎట్లవడితే అట్లా వ్యాఖ్యానంతో మార్చే దుష్ట స్వభావం కూడా కెసిఆర్ వ్యక్తిత్వంలో భాగమే! తన అవసరాల కోసం బొంత పురుగుతోపాటు కాషాయ జెండాను కూడా ముద్దాడే స్వభావం కూడా కెసిఆర్ నైజమే!

ఈ పరిమితిలో కూడా జాతీయ పార్టీ తెలంగాణా నుండి రావడాన్ని ఆహ్వానిస్తున్నాను. పివి నర్సింహారావు సంస్కరణలతో దేశాన్ని మలుపు తిప్పి దేశాన్ని ముందుకు నడిపించినట్టు కెసిఆర్ రాజకీయాల్లో అలాంటి పాత్ర నిర్వహించే అవకాశం కూడా రావచ్చు ఎవరు చెప్పగలరు క్షణ క్షణం మారే రాజకీయాల్లో? ముందుకు వచ్చేవారుండాలేగానీ జ్యోతిష్యం లాగే నేటి భారతీయ రాజకీయాల్లో ఏదైనా సంభవమే! లోక్ నాయక్ జయ ప్రకాశ్ నారాయణ్ వంటి విశాల జాతీయ దృష్టితో ముందుకు వచ్చే వారి అవసరం దేశానికి ఇపుడు ఎంతైనా ఉంది.

బి.ఎస్. రాములు, సామాజిక తత్వవేత్త

## మాలపల్లిలో ఘరానా మోసం

**హుస్నాబాద్ 10 డిసెంబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో గొల్లపల్లి నరసయ్య అనే రైతు తన వ్యవసాయ బావి వద్ద వ్యవసాయ పనులు చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి నాలుగు తారీకు ఆదివారం రోజున రైతు బావి వద్దకు వచ్చి స్నానం చేసుకుంటానని చెప్పి రైతుతో పరిచయమైనాడు తిరిగి 8 తారీకు గురువారం ఉదయం 10:30 నిమిషములకు మళ్లీ రైతు వద్దకు వచ్చినాడు రైతుతో కొద్దిసేపు మాట్లాడి అన్నగారు నా సెల్లులో బ్యాలెన్స్ అయిపోయింది నీ సెల్లు ఇస్తే మా వారితో ఫోన్ మాట్లాడి ఇస్తా అని చెప్పినాడు రైతు ఫోన్ ఇచ్చినాడు సదరు వ్యక్తి ఫోన్ మాట్లాడుచుండగా రైతు తన బావి వద్ద గడ్డి చెత్త కాలబెట్టుచున్నాడు. చెత్త కాలపెట్టే సమయంలో మంట పెద్దదిగా మండింది. ఆ సమయంలో ఆ వ్యక్తి ఫోన్ తీసుకొని బండి పై వెళ్లిపోయినాడు. రైతు చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో దొంగను దొరక బట్టలేకపోయినాడు. రైతు వద్ద ఉన్న ఫోను 25 వేల విలువ గలది జరిగిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆ దొంగ వచ్చిన సమయము మాలపల్లి గ్రామంలో సిసి ఫుటేజీలో రికార్డు అయినటువంటి సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలించగా అతడు హీరో స్పెండర్ ప్లస్ బండిమీద వచ్చినాడు బండికి నంబర్ ప్లేట్ లేదు దాని ముందు భాగంలో ప్రెస్ అని వ్రాసి ఉంది సదరు వ్యక్తి కోసం గాలిస్తునట్లు ఎస్. ఐ శ్రీధర్ తెలిపారు. అతని సిసి ఫుటేజీలో దొరికనటువంటి ఫోటోలు మీడియాకు విడుదల చేస్తున్నట్లు తెలియచేశాడు. మాలపల్లి సర్పంచ్ సర్పంచ్ శ్రీ బత్తుల మల్లయ్య



మాట్లాడుతూ.... గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియచేశాడు

### హజరత్ సయ్యద్ యాకుబ్ షావలి

## దర్గా, మజీద్‌ను రక్షించాలి

**జనగామ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** జనగామ శివారు హైదరాబాద్ రోడ్డులో ఉన్న హజరత్ సయ్యద్ యాకుబ్ షావలి దర్గా మరియు మజీద్ ను దశాబ్ద కాలం నుండి కులమతాలకు అతీతంగా ఎందరో భక్తులు ఇక్కడ దర్శించుకుంటున్నారని, ఇలాంటి చరిత్ర కలిగిన దర్గాను ఔటర్ రింగ్ రోడ్డు పనుల్లో భాగంగా దర్గాను తీసివేసే విధంగా మార్కింగ్ చేసిన విషయమై గతంలో కలెక్టర్ కి మరియు ఎమ్మెల్యే కి దరఖాస్తు చేయగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సానుకూలంగా స్పందించారు కానీ ఇప్పటివరకు ఎమ్మెల్యే గానీ అధికారులు గాని ఈ సమస్యపై ఇప్పటివరకు స్పందించకపోవడంతో దర్గా కమిటీ సభ్యులు ముస్లిం యువజన నాయకులు శుక్రవారం నమాజ్ అనంతరం దర్గా కు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గాను కాపాడాలని ఫ్లెక్సీలు చేత పట్టుకొని దర్గాను కాపాడాలని నినాదాలు చేశారు.ఎమ్మెల్యే దర్గా విషయంలో త్వరగా చొరవ చూపి దర్గా తీసివేసే విధంగా పెట్టిన మార్కింగ్ ను పక్కకు జరిపించి దర్గాను కాపాడాలని కమిటీ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సాధిక్ ఫౌండేషన్ అధినేత సాధిక్ అలీ,దర్గా కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ పాషా, అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్,





పాషా భాయ్, కమిటీ సభ్యులు సిరాజ్, ఇక్బాల్, జాంగిర్, అబ్దుల్ షకీల్, ఘని,పాషా, బబ్లు, అంజత్, అబ్బు భాయ్, అన్వర్, ముబీన్, మహమ్మద్ గౌస్, యాకూబ్ మక్బూల్, జహంగీర్, అలీముద్దీన్, మరియు ముస్లిం మైనార్టీ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అంతర్గత నాణ్యత భరోసా కేంద్రం ఆధ్వర్యంలో వాణిజ్య, నిర్వహణ రంగంలో

## అనుభవ పూర్వక అభ్యాసన, బోధన పద్ధతులు

**సైనిక పురి డిసెంబర్ 10 (ప్రజామంటలు):** భారతీయ విద్యా భవన్ వివేకానంద కళాశాల సైనిక్ పురిలో గల వాణిజ్య విభాగం ఐదు రోజుల అభివృద్ధి కార్యక్రమం 5 డిసెంబర్ నుండి 9 డిసెంబర్ వరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాలలోని అంతర్గత నాణ్యత భరోసా కేంద్రం ఆధ్వర్యంలో వాణిజ్య, నిర్వహణ రంగంలో " అనుభవ పూర్వక అభ్యాసన బోధన పద్ధతులు" అని శీర్షికపై జాతీయ విద్యా విధానానికి ముందడుగు అనే అంశం ఆధారంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బోధన పద్ధతులను అనుభవ పూర్వక అభ్యాసన విధానాన్ని లక్ష్యంగా కొనసాగించారు. ఈ కార్యక్రమం వివిధ సిబ్బంది సభ్యులు సమర్థవంతమైన బోధన పద్ధతులను, లోతైన అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 57 మంది పాల్గొనడం ద్వారా ఉత్సాహంగా కొనసాగింది. పారిశ్రామిక రంగంలోనూ విద్యారంగంలోనూ పేరొందిన నిపుణులైన వారు ఐదు రోజులు 16 విభాగాలలో ప్రసంగించి కార్యక్రమానికి వన్నె తెచ్చారు. ఈ భాగంలో ప్రత్యేకంగా డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు.




### సహజన్యాయంలో భాగమే మానవ హక్కులు

**జస్టిస్ చంద్రయ్య**

**హైదారాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** నార్సింగిలోని పదాల రామిరెడ్డి న్యాయ కళాశాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మానవ హక్కుల రాష్ట్ర సెమినార్‌కు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్




గౌరవాధ్యక్షుడు డాక్టర్ జస్టిస్ జి. చంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరైనారు. జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పాటల అవగాహన కలిగి ఉండి, సమాజంలోని అట్టడుగు వర్గాల హక్కుల రక్షణకు కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన తోటి వారి హక్కులను రక్షిస్తూ, సమాజ ఉన్నతి కొరకు పాటుపడాలని, మానవ హక్కులు సహజ న్యాయంలో భాగమని అన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ విభాగాధిపతి శ్రీనివాస్ రెడ్డి, కళాశాలల కార్యదర్శి విజయ కళ్యాణి, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కవితకు ఎమ్మెల్యేల కృతజ్ఞతలు

**ధర్మపురి డిసెంబర్ 09 (ప్రజామంటలు):** కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.100 కోట్లు మంజూరు



చేయగా, నిధుల మంజూరుకు, ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను జగిత్యాల, చొప్పదండి ఎమ్మెల్యే లు డా. సంజయ్ కుమార్, సుంకె రవి శంకర్ లు కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ కవిత కు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

### ధర్మపురి స్వామివారిని

## దర్శించుకున్న ఏబీవీపీ నాయకులు

**ధర్మపురి డిసెంబర్ 10 (ప్రజా మంటలు):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ శ్రీ యజ్ఞవాంక్ శుక్లాజీ



ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆయన మాట్లాడుతూ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతమని, అదే విధంగా భారతదేశం హిందూ ధర్మంతో వివిధ సంస్కృతి సాంప్రదాయాలతో ఉందని దేవస్థానాన్ని దర్శించుకోవడం నాకు చాలా ఆనంద దాయకమని అదేవిధంగా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పూర్తి సమయ కార్యకర్త పిల్లి శ్రీనివాస్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కస్తూరి శరత్ కుమార్, హైదరాబాద్ సిటీ సెక్రటరీ శ్రీకాంత్ మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి పౌరస్మృతి దేశం హక్కు!

దేశంలో పౌరులంతా ఒక్కటే అన్న భావన రాకుండా రాజకీయ పార్టీలు చాలా తెలివిగా తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రజల్లో కులమతాలు, వర్గ విభేదాలు లేకుండా అంతా భారతీయులమే అన్న భావన లేకుండా చేస్తున్న వారిలో విపక్షాలు ముందు వరసలో నిలుచున్నాయి. అందుకే వారు తమ ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రయోగిస్తున్నారు. ప్రజలు ఎప్పటికీ ఒక్కటి కాకుండా చూసుకోవడం వాటి లక్ష్యంగా కనిపిస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో రాజకీయపార్టీలు అనుసరిస్తున్న తీరు దేశద్రోహ చర్యగానే భావించాలి. ఎందుకంటే ఏ దేశంలో అయినా ప్రజలందరికీ ఒకేరకమైన హక్కులు ఉంటాయి. ఒకే రకమైన చట్టాలు ఉంటాయి. కానీ ఏం దౌర్భాగ్యమో భారత్‌లో మాత్రమే ఇలా వేర్వేరుగా చట్టాలు ఉంటాయి. ఉండాలని కమ్యూనిస్ట, కాంగరెస్ పార్టీలు కోరుకుంటున్నాయి కూడా. చట్టాలు ఒకేరకంగా ఉండడానికి వీలులేదన్న కుత్సిత భావనలో రాజకీయపార్టీల నేతలు ఆలోచిస్తున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులంత గోడవాటంగాళ్లు ..దేశంలో మరొకరు ఉండరు. చైనా, రష్యా, క్యూబా గురించి మాట్లాడుతున్న ఎర్ర జెండా వాళ్లకు భారత్‌లో మాత్రం ప్రజలందరి రక్తం ఒక్కటే అన్న సోయి ఉండదు.ఎవరి రక్తం వారిదే అన్న వాదన లో ఉంటారు. ఉపన్యాసాలు ఇచ్చే సమయంలో మాత్రం మనమంతా ఒక్కటే.. మనందరిలోని రక్తమంతా ఒక్కటే అంటారు. కులమతాల అడ్డుగోడలు తొలగాలనేది వారే.. కుల మాతాలకు అనుగుణంగా చట్టాలు ఉండాల్సింది అని పట్టుబడేది వారే.ఇలా అయితే దేశం మరో వందేళ్లయినా అభివృద్ధి చెందదని గుర్తించాలి. కమ్యూనిస్టులు.. వారిని అనుసరిస్తున్న వారు తమ ఆలోచనా ధోరణి బూజు పట్టిందన విషయం తెలుసు కోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో వారు ఆడుతున్ననాటకాలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి తప్ప మరోటి కాదు. దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతిని తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ ఎంపీ కిరోడిలాల్ మీనా శుక్రవారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. దీనిపై విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ బిల్లు వైవిధ్యమైన భారతీయ సంస్కృతిని దెబ్బతీస్తుందని కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీఎంసీ ఎంపీలు ఆరోపించారు. బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాంతో రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ బిల్లు ప్రవేశపెట్టాలా? వద్దా? అన్నదానిపై ఓటింగ్ నిర్వహించారు. 63 మంది అనుకూలంగా, 23 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. దాంతో మెజారిటీ ప్రకారం బిల్లును ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా జాతీయ దర్యాప్తు, పరిశోధన కమిటీకి బిల్లును రూపొందించే బాధ్యత అప్పగించాలని, దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసేలా చూడాలని కిరోడి లాల్ విన్నవించారు. గతంలోనూ ఉమ్మడి పౌరస్మృతి బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టాలని కేంద్రం చూసింది. కానీ, కుదరలేదు. దాంతో పూర్తి మెజారిటీతో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ బిల్లును తెరపైకి తీసుకొచ్చింది. మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టం వర్తించాలన్నది బిల్లు లక్ష్యం. నిజానికి మతాచారాలు ఎవరికి వారు నిర్వహించుకోవచ్చు. మర్డర్లు, రేపులు,



దొంగతనాలు, పెళ్లిల్లు చేసుకునే సమయంలో చట్టం అందిరికీ ఒకేలా ఉండాలి. అంటే.. పెండ్లిళ్లు, విడాకులు, వారసత్వం, దత్తత, జీవన భృతి అంటే..భరణం, మనోవర్తి, ఇతరత్రా మొదలైన అన్ని అంశాల్లో కుల, మత, వర్గాలకు అతీతంగా పౌరులందరికీ ఒకే చట్టం ఉండాలన్న విశాల దృక్పథాన్ని విపక్షాలు అడ్డుకున్నాయని గుర్తించాలి. నిజానికి దేశంలో ఇప్పటి వరకు మతపరమైన చట్టాలే ఉన్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. వీటివల్ల ఎన్ని గందరగోళాలు వస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. అందరిదీ ఒకే రక్తం అంటున్న వారు అందరికీ ఒకే రకమైన న్యాయం,చట్టం ఉండాలన్న సోయిని మరచి వ్యవహరిస్తున్నారు. మన దేశం ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, సర్వమత సమానత్వాన్ని పాటించాలని, అన్ని భాషలను గుర్తించి గౌరవించాలని రాజ్యాంగంలో అనేక అంశాలను చేర్చారు. కానీ ఇన్నేళ్లయినా కుల మతాల కారణంగా ప్రజలందరూ భయం భయంగా బతికే వాతావరణం దేశంలో చూస్తున్నాం. కులమతాలు వారి ఆచార వ్యవహారాలు ఇంటికే పరిమితం కావాలి. చట్టం ముందు అంతా ఒక్కటే అన్న భావనరావాలి. అంటే ఉమ్మడి పౌరస్మృతి ద్వారానే ఇది సాధ్యం అవుతుంది. ఈ విషయంలో చిన్న పిల్లాడికిచెప్పినా అర్థం అవుతుంది. కానీ చట్టసభలకు ఎన్నికైన కమ్యూనిస్టులు వారికి అండగా ఉంటున్న పార్టీల వారికి మాత్రం అర్థం కావడంలేదు. భారత దేశ సమగ్రతను, సమ భావాన్ని గౌరవించే వాళ్ళందరూ ఏకోన్ముఖంగా పౌరస్మృతిని కోరాల్సిందే. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత భారత దేశాన్ని ఐక్యంగా ఉంచాలని చేస్తున్నప్రయత్నాలకు అడుగడున్నా అడ్డుకుంటున్నారు. రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని గగ్గోలు పెడుతున్నారు. వీరి మాటలు పట్టించుకుని ఉంటే కాశ్మీర్‌లో 370 రద్దయ్యేది కాదు. ఎందుకంటే వారికి ఓట్లు తప్ప దేశం గురించి పట్టదు. దేశాన్ని ఎందుకు విడదీశారో..మతప్రాతిపదిక ఎందుకు ఆ పనిచేశారో చర్చ చేయరు. భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా అమలు కావాలంటే ఏకభావన రావాలి. సమాన హక్కులు ఉండాలి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పాదుకొల్పాలి. ఇంకా పేదలను పేదలుగా, మైనార్టీలను ఇంకోరకంగా చూసే సంస్కృతి పోవాలి. ప్రతి ఒక్కరూ మనమంతా ఒక్కటే అన్న భావన కోసం చేసే ఎలాంటి ప్రయత్నాన్ని అయినా స్వాగతించాల్సిందే. ప్రజా వ్యతిరేక చర్యలను రెచ్చగొడుతూ.. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య మతాల పేర్లతో వైషమ్యాలను సృష్టిస్తూ భౌతికంగా దాడులు చేసుకునే వాతావరణాన్ని దూరం చేయాలి. అనేక భాషల ప్రజలు, అనేక మత విశ్వాసాలతో ఉన్నవారంతా కలసి మెలసి ఒకే రాజ్యంలో సహజీవనం చేసే సత్ సాంప్రదాయం భారత ప్రజల మధ్య ఉన్నది. అది ఇక నిరంతరంగా సాగాలి. జాతీయోద్యమంలో చీలిక తెచ్చేందుకు బ్రిటిష్ పాలకులు విభజించి పాలించు సూత్రంలో భాగంగా భారతీయ ప్రజల మధ్య హిందూ, ముస్లిం మతాల పేరుతో ప్రజల్ని విభజించే కార్యక్రమం చేసింది. రాజకీయ నాయకుల పుణ్యమా అని నేటికీ అదే కొనసాగు తోంది. అది పోవాలంటే ప్రజలంతా ఒక్కటే అన్న భావన రావాలి.

ప్రజల్లో చట్టాల పట్ల గౌరవం ఉండాలి. నీకో చట్టం..నాకో చట్టం అన్న భావన ఉండరాదు. ప్రజల మధ్య ఐక్యత, దేశ సమగ్రత కాపాడుకోవడానికై అన్ని మతాలను సమభావనతో చూసేలా చట్టాలు ఉండాలి. మతాల ఆధారంగా చట్టాలు ఉండరాదు. ప్రజల ఆధారంగా చట్టాలు ఉండాలి. రాజకీయ పార్టీలు కళ్లు తెరవకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు ఈ విషయం లో రాజకీయ పార్టీలను నిలదీయాలి. వారు చెప్పే కాకమ్మ కబుర్లను ఎదరించాలి. అప్పుడే దేశం ముందుకు సాగతుంది. ఒకేదేశం..ఒకే ప్రజ..ఒకే చట్టం అన్న నినాదం రావాల్సిందే!





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## అమ్మ ఆవు

ఒక చిన్న పల్లెటూరులో ఒక ఆమె (అమ్మ) ఆవులు మేపుతూ జీవనాన్ని సాగిస్తుంది ఉండేది ఒకానొక రోజు యధావిధిగా ఆవును పొలం గట్టుమీద ఆవులని తోలి ఆమె ఒక గట్టుమీద కూర్చుని బాధపడుతూ ఉంటుంది.ఆవుల మందలో ఒక ఆవు తదేకంగా ఆమె వైపు చూస్తూ ఆమె (అమ్మ) ఎంతో బాధతో తల్లడిల్లుతున్న ఆ దృశ్యాన్ని చూసి ఆమె(అమ్మ)



దగ్గరకు వెళ్లి ఆవు ఇలా అంటుంది అమ్మ ఎందుకు నువ్వు ఇంతలా బాధపడుతున్నావు అని అడుగుతుంది ఆమె (అమ్మ) మౌనంగా అలానే ఉంటుంది ఆవు మళ్లీ అమ్మ ఎందుకు నువ్వు అలా ఉంటున్నావు అంతలా బాధపడడానికి ఏమి కారణం చెప్పు అని మళ్లీ మళ్లీ అడుగుతుంది ఏమి చెప్పమంటావు? ఏమని చెప్పమంటావ్? ముగ్గురుని కన్నా అందులో ఇద్దరికీ పెళ్లి చేశాను చిట్టచివరివాడు చదువుతున్నాడు వాడి చదువుకోసమే ఈ నా బెంగ అంతా ఈ నా బాధంతా కట్టుకున్నవాడు పట్టించుకోలేదు ఉన్న పెద్ద కొడుకు అంతకంటే పట్టించుకోలేదు ఉన్న చిన్నవాడిని ప్రయోజకుని చేద్దామని అనుకున్న నా శక్తి కొద్ది వాడిని డిగ్రీ వరకు చదివించా. ఇంకా పై చదువులు అంటే నా చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు పట్టణాల్లో చదువంట అది చదవాలంటే అక్కడికి పంపించాలంటే డబ్బు కావాలి కదా అదే నా బాధంతా అని బాధపడుతూ చెబుతూ ఇలా అంటుంది ఆమె(అమ్మ) నాకు నువ్వే ఆధారం వాడికి నేనే ఆధారం మనమిద్దరం ఉంటే వాన్ని బ్రతుకు ఒక అర్థం ఉంటుంది అనే ఆశ నా ఆశ ఫలిస్తుందో లేదోనని ఏడుస్తూ అంటుంది ఆవు అంతలో నువ్వు నన్ను నీ బిడ్డల్లాగా పెంచుతున్నావు ఆ సంగతి నాకు తెలిసిందే కదా నేను నీ భర్త లాగా! నీ కొడుకు లాగా! నిన్ను బాధపెట్టను నా ఈ ఊపిరి ఉన్నంతవరకు నిన్ను సంతోష పెట్టడానికి నీ బాధలు తీర్చడానికి బ్రతుకుతా అని బదులు మాట ఇచ్చింది మాటల విన్న ఆమె (అమ్మ) ఆ మాటలు విన్న లేచి ఆవుని గట్టిగా కౌగిలించుకొని అలానే ఉండిపోయింది అవుకి మాటలు రావడం లేదు ఆమెకి మాటలు రావడం లేదు రెండు మనసులు ఒక్కటై బాలుడు కోసం ఒకరినొకరు జీవిస్తున్నారు.

– లక్ష్మీ శ్రీనివాస్
96766 01192


## సిరిసిల్ల చిన్నారి, సాహిత్యాభిమానికి జాతీయ పురస్కారం

### (పత్తిపాక మోహన్‌కు "కేంద్ర సాహిత్య అకాడమీ 2022 అవార్డు సందర్భంగా)

ఆయన సినారే గారికి ప్రియ శిష్యుడు...

డాక్టర్ పత్తిపాక మోహన్ గారు కవి ,విమర్శకులు ,రచయిత బాలసాహితీవేత్త ,ఈయన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 1972 జనవరి 5న లక్ష్మీరాజం గంగాబాయి దంపతులకు చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో జన్మించాడు .చేనేత కుటుంబం వీరిది. ఈ నేపథ్యంలోనే ఈయన ఎన్నో కవిత్వాలు రాశారు. మానేరు రచయితల సంఘం వ్యవస్థాపకుడిగా, సాహిత్య సేవ చేశారు. తెలుగు సాహిత్యంలో ఎం ఎ, పి హెచ్ డి చేశారు.

1997లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి యువ విశిష్ట సాహిత్య పురస్కారం, 2009లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం,




2011లో తెలుగు విశ్వవిద్యాలయం బాల సాహిత్య పురస్కారాలు లభించాయి .2017 తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా విశిష్ట సాహిత్య పురస్కారం డాక్టర్ నన్నపనేని మంగాదేవి బాలసాహిత్య పురస్కారం, 2019లో సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు జన్మదిన లలిత కళా పురస్కారం ,కాళోజి కర్మయోగి పురస్కారం, బాలబంధ సమతా రావు బాల సాహిత్య పురస్కారాలు మరెన్నో అందుకున్నారు పత్తిపాక మోహన్ గారు.

పిల్లల కోసం మన కవులు, చందమామ రావే ,వెన్నెముద్దలు, ఆకుపచ్చని పాట, స్వచ్ఛ సర్వేక్షణ, తొలి బాల గేయాలు, ఒక్కేసి పువ్వేసి చందమామ, బాలల బతుకమ్మ పాటలు, సినారె కథ ,బాల సాహిత్య రచనలు, పిల్లల కోసం మన పాటలు, పొడుపు కథలు, వాన వాన వల్లప్ప బాల గేయాలు, ఆకుపచ్చని ఆశలతో తెలంగాణ బడి పిల్లల కవిత సంకలనానికి సంపాదకత్వం వహించారు.

ఆంగ్లం ఇతర భారతీయ భాషల్లోంచి 16 పుస్తకాలు పిల్లల కోసం తెలుగులోకి అనువదించారు.

సముద్రం, బంతిపూలు, పచ్చబొట్టు , కౌముది, సాహిత్య వ్యాసాలు, తెగిన పోగు, దీర్ఘ కవిత, కఫమ్, చేనేత నానీలు, మొదలగు 30 పైగా పుస్తకాలు వీరి రచన ,సంపాదకత్వంలో వచ్చాయి. కేంద్ర సాహిత్య అకాడమీ 2022 పురస్కారానికి ఎంపికైన డాక్టర్ పత్తిపాక మోహన్ గారి బాలల తాత బాపూజీ గేయాల సంకలనంరెండు భాగాలు గా కలిగిన ,ఈ పుస్తకంలో మొదటి భాగం గాంధీ గేయాలతో, రెండవది గాంధీగేయ కథతో ఉంటుంది .చిన్న వయసులోనే గాంధీ చూపిన గాందేయవాదం, వ్యక్తిత్వం జాతీయ ఉద్యమాన్ని మహాత్ముడు నడిపిన తీరు, పిల్లల మనసుకు హత్తుకునే విధంగా డా.పత్తిపాక మోహన్ గారు గేయాలను రచించారు.

**బాపు నీ సందేశం**
**జాతికే అది ఆదర్శం**
**ఆచరణం నీ మార్గం**
**సదా మాకు ఆదేశం**

**మద్యం మాంసాలు**
**ముట్టవద్దు అన్నావు**
**సాత్వికమార్గాన్ని**
**పాటించి చూపావు**
**(నీ మార్గం గేయం)**

**నిన్ను చూసి**
**మురిసింది భరతావని**
**గాంధీ తాత**
**నీ బోసి నవ్వు చూసి**
**మైమరిచింది గాంధీ తాత**

**అలుపెరుగని యోధుడవు వీరుడవు**
**గాంధీ తాత స్వాతంత్రసారథివి**
**ధీరుడవు గాంధీ తాత (స్వాతంత్రసారథి గేయం)**

"వ్యాఖ్యానాధ్యక్షుడుగా ప్రశంసలు పొందిన వ్యాఖ్యత, నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియాలో సహాయ సంపాదకులు,14 బాల సాహిత్య సంకలనాలు 28 బాల సాహిత్య అనువాదాలు చేసిన బాల సాహితీవేత్త, తెలంగాణ ప్రాథమిక స్థాయి తెలుగు పాఠ్యపుస్తక సంపాదకు ల్లో ఒకరు.2022 సంవత్సరానికి "బాలల తాత బాపూజీ గేయ సంకలనానికి "కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన కవి. స్నేహశీలికి అభినందనలు.



-యాడవరం చంద్రకాంత్ గౌడ్
సిద్దిపేట, 9441762105

## సామాజిక సంస్కరణలకు ఆద్యుడు సుబ్రహ్మణ్య భారతి

### ఆధునిక తమిళ సాహిత్యానికి మార్గదర్శకుడు

**(డిసెంబర్ 11...సుబ్రహ్మణ్య భారతి జయంతి)**

కవిత్వంలో ప్రగతి శీలమైన, సంస్కరణాత్మకమైన ఆదర్శాన్ని వ్యక్తీకరించిన కవి సుబ్రహ్మణ్య భారతి. ఆధునిక తమిళ సాహిత్యానికి ఆయనను మార్గదర్శకునిగా భావిస్తారు. ప్రాచీన, సమకాలీన అంశాల మేలు కలయికగా నిలిచే కవిత్వ శైలి ఆయన సొంతం. ఆధునిక తమిళ సాహిత్యంలో ఆయన ఆలోచన, ఊహ, పద్యంలోని పటుత్వం కొత్తపుంతలు తొక్కాయి.

వేలాది కవితలు... భారత జాతీయ గీతాలు, ప్రణయ గీతాలు, బాలల కవితలు, ప్రకృతి గీతాలు, తమిళ భాష గొప్పతనాన్ని ఉగ్గడించే కవితలు, భారత స్వాతంత్ర్య పోరాట ప్రముఖులైన తిలక్, గాంధీ, లజపతిరాయ్




వంటివారిని ప్రస్తుతించే కవితలు వంటి విస్తారమైన, విభిన్నమైన అంశాలను స్వీకరించి అద్భుతమైన రీతిలో రాశారు. శక్తి, కాళి, వినాయకుడు, సుబ్రహ్మణ్యుడు, శివుడు, కృష్ణుడు వంటి వారినే కాక ఇతర మతదేవతలైన అల్లా, ఏసు వంటివారిని కూడా ప్రస్తుతించారు. జాతీయ, సంస్కరణ నాయకులైన అరబిందో, బాలగంగాధర తిలక్, స్వామి వివేకానంద వంటివారి ప్రసంగాలను అనువదించారు.

చిన్నస్వామి సుబ్రహ్మణ్య భారతి' (1882 డిసెంబరు 11 – 1921 సెప్టెంబరు 12) తమిళ రచయిత, కవి, పత్రికా సంపాదకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శిగానూ, "మహాకవి భారతి"గానూ సుప్రసిద్ధుడు, తమిళ సాహిత్య ప్రముఖుల్లో అత్యున్నత వ్యక్తిగా పేరొందారు. ఆయన అసంఖ్యాక రచనలు భారత స్వాతంత్ర ఉద్యమ కాలంలో దేశభక్తి, జాతీయత వంటి భావాలను వెలుగొందేలా చేశాయి.

భారతి చిన్నసామి సుబ్రహ్మణ్య అయ్యర్, లక్ష్మీ అమ్మాళ్ దంపతులకు సుబ్బయ్యగా 11 డిసెంబర్ 1882 లో డిసెంబర్ 11న ఎట్టయపురం గ్రామంలో జన్మించారు. తిరునల్వేలిలోని ఎం.డి.టి. హిందూ కళాశాల అన్న స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. యుక్త వయసు నుంచి సంగీతం అభ్యసించడం, 11వ యేటనే కవితలల్లడం నేర్చారు. విద్యలకు అధిదేవత అయిన సరస్వతీ దేవి పేరిట "భారతి" అన్న బిరుదాన్ని ఆ సమయంలోనే ఆయన పొందారు. విశేషమైన పట్టుదల, కృషితో ఆయన 32 భాషలు (29 భారతీయ భాషలు, 3 విదేశీ భాషలు) నేర్చుకున్నారు.

స్త్రీలు రాజకీయాల్లో భాగస్వాములు కావాలని ప్రబోధిస్తూ, ఉద్యమించిన వారిలో తొట్టతొలి సంస్కర్తగా భారతిని భావిస్తారు. భారతి స్త్రీల హక్కుల గురించి, వారి విద్య గురించి విస్తృత స్థాయిలో ఆలోచించారు. స్త్రీ పురుషులు ఇద్దరూ సమానులేనని భావిస్తే ప్రపంచం వైజ్ఞానికంగా, మేధాపరంగా సమున్నతంగా విలసిల్లుతుందని భారతి భావించారు. స్త్రీల హక్కులకు భంగం కలిగించేలా మాట్లాడిన శాస్త్రాలను, ఆచారాలను ఆయన ఖండించారు. ఆయన భావాల్లో చాలావరకూ ఆధునిక కాలానికి కూడా సమకాలీనంగా నిలవడం విశేషం.

హిందూ సమాజంలోని కుల వ్యవస్థకు కూడా భారతి వ్యతిరేకంగా పోరాడారు. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా తన కుల గుర్తింపును విడిచి పెట్టేశారు. జీవించే ప్రతి జీవం సమానమేనని భావించారు. దీన్ని చూపించేందుకు ఒక యువ దళితునికి ఉపనయనం చేసి బ్రాహ్మణుని చేశారు. అప్పట్లో తర్వాతి తరాల వారి మనస్సులోకి పెద్దలు విభజన బీజాలు నాటడాన్ని వెక్కిరించారు. వేదాలను, గీతను బోధించేప్పుడు తమ స్వంత ఆలోచనలు దానిలో చేర్చి కువ్యాఖ్యానాలు చేయడాన్ని బహిరంగంగా ఖండించారు. దళితులను హిందూ ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి ఆయన గట్టిగా మద్దతిచ్చారు.

తమిళనాట సుబ్రహ్మణ్య భారతి భావాత్మక విప్లవాన్ని సాధించారు. సంస్కరణ, దేశభక్తి, జాతీయ వాదం, తమిళ భాష ఔన్నత్యం వంటి అంశాల్లో ఆయన కవితలు తమిళులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. సామాన్యమైన ప్రజలు ఆయన కవితలను కంఠస్థం చేసి సందర్భానుసారం ప్రస్తావించే స్థాయికి వచ్చాయి. కోట్లాదిమంది ప్రజలు ఆయన రాసిన కవితల పంక్తులను ప్రస్తావించడం విశేషం. ప్రేమ, భక్తి, కరుణ, శాంతి, యుద్ధం వంటి సార్వజనీనమైన అంశాల్లోనూ భారతి గీతాలు సందర్భానుసారంగా ప్రజల నాలుకలపై నర్తించాయి.

భారత ప్రభుత్వం, మానవ వనరుల అభివృద్ధి శాఖతో కలిసి 1987లో అత్యున్నత జాతీయ స్థాయి సుబ్రహ్మణ్య భారతి పురస్కారాన్ని నెలకొల్పి ప్రతి సంవత్సరం హిందూ సాహిత్యంపై అత్యున్నత స్థాయి రచనలు చేసిన రచయితలను సత్కరిస్తోంది. భారతీయార్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పేరిట 1982లో కోయంబత్తూరులో నెలకొల్పారు. మెరీనా బీచ్ వద్ద, భారత పార్లమెంటు భవనం వద్ద భారతీయార్ విగ్రహాన్ని నెల కొల్పారు. కోయంబత్తూరు లోని భారతీయార్ రోడ్డు, న్యూఢిల్లీ లోని సుబ్రమణియం భారతి మార్గ్,ఇలా ఎన్నో రోడ్లుకు ఆయన పేరు పెట్టారు. కర్ణాటక సంగీత రంగంలో తరచుగా వినవచ్చే కృతుల్లో సుబ్రహ్మణ్య భారతి కీర్తనలు ఉన్నాయి.

ఆయన రచించిన పలు కీర్తనలను పలువురు కర్ణాటక సంగీత విద్వాంసులు కచేరీల్లోనూ, రికార్డుల్లోనూ గానం చేశారు. 1921 సెప్టెంబరు 12లో అర్థరాత్రి ఆయన మరణించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## కర్ణాటకలో ప్రాచుర్యం కానున్న తెలంగాణ పథకాలు

జాతాయరాజకీయాల్లోకి ప్రవేశించిందుకు పార్టీ పేరును బిఆర్‌స్‌గా మార్చిన కెసిఆర్ అప్పుడే తన పాపాఉలర్ పథకం 24 గంటల కరెంట్ గురించి చెప్పేశారు. దేశంలో 24 గంటల కరెంట్ రెండేళ్లలోనే అందిస్తామని ప్రకటించారు. ముందుగగా రేపటి కర్నాటక ఎన్నికల్లో దీనిని అమటు చేస్తామని ప్రకటించబోతున్నారు. జనతాదళ్‌తో అవగాహనతో పోరాడుతామంటున్న కెసిఆర్ అక్కడ రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు నినాదాలు కాబోతున్నాయనడంలో సందేహం లేదు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోనూ కెసిఆర్ పాపులర్ పథకాలు మరోమారు ప్రచారాంశం కానున్నాయి. రాజకీయ విమర్శలతో పాటు పథకాల పనితీరు ముందుకు రానున్నాయి. ప్రధానంగా 24 గంటలు కరంట్ అందిస్తున్న తీరును ఆయన బాగా ముందుకు తేనున్నారు. ఎండాకాలంలో ఊరూరా కరెంట్ వస్తున్న విషయాన్ని బాగా ఫోకస్ చేయనున్నారు. తెలంగాణలో గత ఎనిమిదేళ్లుగా ఇప్పటికే ట్రాన్స్‌కో కూడా ఎక్కడా లోటుపాట్లు లేకుండా విద్యుత్ సరఫరాలో ముందున్నది. ప్రధానంగా ఈ ఎనిమిదేళ్లలో విద్యుత్ సమస్యను అధిగ మించామనే చెప్పాలి.. అది కొని ఇస్తున్నారా..లేక మరో రకంగా ఇస్తున్నారా అన్నది అప్రస్తుతం. ఎందుకంటే కరెంట్ వెతలతో నానా కష్టాలు పడ్డ సామాన్యులకు, రైతులకు, పారిశ్రామికవేత్తలకు కరెంట్ లేదు..రాదు అన్న ఆలోచన లేకుండా చేసిన ఘనత కెసిఆర్‌దే. ఈ విషయంలో మొహమాటం లేకుండా ప్రజలే చెబుతారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత ఎనిమిదేళ్ల కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారనే చెప్పాలి. ఇలాంటి నిర్ణయాలతో తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రక ఘట్టంగా పేర్కొనాలి. పాలనా వికేంద్రీకరణలో ఇదో మైలురాయి. స్వాతంత్ర్యం వచ్చాక ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ప్రధానంగా కెసిఆర్ ఇప్పుడు రైతుల ఎజెండాను భుజానకి ఎత్తుకున్నారు. రైతుబంధుతో పాపులర్ అయిన కెసిఆర్ ఇప్పుడు వారినే నమ్ముకున్నారు. అలాగే వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన వారినే ఓటు బ్యాంక్‌గా గ్రహించారు. ఇందులో భాగంగానే భారతదేశంలోనే గొప్ప రైతులు, ధనవంతులైన రైతులు, ధనవంతులైన యాదవులు ఎక్కడ ఉన్నారంటే.. తెలంగాణ రాష్ట్రంలోనే అని చెప్పుకోవాలన్నారు. దళితులు, గిరిజనుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. దేశంలోనే అతి ఎక్కువ సమయంలో ఆర్థికప్రగతి సాధించాం..

అతికొద్ది సమయంలోనే ఇవన్నీ సాధించుకున్నాం. మిషన్ భగీరథ..కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా కెసిఆర్ కలల ప్రాజెక్టులు. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్‌తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఇలాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లారు. ప్రస్తుతం అమలవుతున్న వాటిలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. ఇకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా తెలంగాణ ఓ వెలుగు వెలుగుతోంది. దేశానికి ఈ పథకం ఆదర్శంగా మారింది. ఇప్పుడు పెద్ద ఎత్తున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం సాగుతోంది. రెండు పడకగదుల ఇళ్లు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి.

## యాదాద్రిలో 2న తొలి వైకుంఠ ద్వారదర్శనం

**యాదాద్రి,డిసెబర్10:** వైకుంఠ ఏకాదశి వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. అందులో భాగంగా యాదాద్రి పునర్ నిర్మితమైన దివ్యాలయంలో వచ్చే నెల 2న తొలిసారి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనోత్సవాన్ని నిర్వహించాలని దేవస్థానం నిర్ణయించింది. ఆలయ పునర్నిర్మాణం తరవాత తొలిసారి వైకుంఠ ఏకాదశి రాబోతున్నది. దైవ దర్శనం, ఆరాధనలకు అనుగుణంగా దీనికోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు నుంచే వార్షిక అధ్యయనోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. వైష్ణవాచారంగా కొనసాగే ఆలయాల్లో అధ్యయనోత్సవాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందస్తుగా ఈ విశిష్ట పర్వాలను నిర్వహించడం క్షేత్ర సంప్రదాయం ఉంది. వచ్చే నెల 2 నుంచి ఆరు రోజులపాటు కొనసాగే ఉత్సవాల్లో అలంకార సేవలతోపాటు ప్రబంధ పఠనం నిర్వహిస్తారు.

అనుబంధంగా కొనసాగుతున్న పాతగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జనవరి 27 నుంచి మూడు రోజుల పాటు అధ్యయనోత్సవాలు, అదే నెల 31 నుంచి వారం రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**క్రీడాపోటీలను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్..ప్రైవేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిద్దితున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మాల్లారెడ్డి అన్నారు. ఘట్ కేసర్ మండలం అంకుశపూర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 6వ ఆర్ డీసీ క్రీడా పోటీలను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ




సందర్భంగా మంత్రి మాట్లాడారు. పేద విద్యార్థులకు మంచి విద్య అందించాలని.. ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండాలని ఎక్కువ నిధులు ఇస్తున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గురుకుల హాస్టల్ లో చదివిన విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలపైనే ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందించాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ గురుకుల పాఠశాలలు ప్రవేశపెట్టారని చెప్పారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చాలా గొప్పగా చదువులు చెపుతున్నారని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. అమ్మాయిలపై చదువు కోసం 20 లక్షల వరకు ఇస్తున్నారు అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 268 గురుకుల పాఠశాలలు ఉన్నాయని.. వీటిలో ఎస్సీ, బీసీ, మైనారిటీల కోసం ప్రత్యేకంగా రాష్ట్రంలో వెయ్యి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని చెప్పారు.

## ఫోటోగ్రఫీ కూడా ప్రభావవంతమైన మీడియానే: సజ్జన్నార్

**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):** ఫోటోగ్రఫీ చాలా ప్రభావవంతమైన మీడియా అని.. ఫోటోస్, విజువల్స్ ద్వారా సమాజం ప్రభావితం అయిన సందర్భాలు చాలా ఉన్నాయని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ మాదాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో హైదరాబాద్ ఆన్ వీల్స్ పేరిట ఏర్పాటు చేసిన ఇండియన్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్ ను ప్రారంభించారు. టీఎస్ఆర్టీసీ, ఇండియన్ ఫోటో ఫెస్టివల్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ



ఆన్ వీల్స్ వెహికల్‌ను సందర్శించారు. ప్రజల్లో ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను తెలియజేయడానికి హైదరాబాద్ ఆన్ వీల్స్ ఉపయోగపడుతుందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చెప్పారు. ప్రజల వద్దకు ఫోటోగ్రఫీని తీసుకెళ్లడం వినూత్న ప్రయత్నమని.. దేశంలోనే ఇది ఇది మొదటిసారి అని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఇది మంచి అవకాశమని అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని, ప్రజల జీవన విధానాన్ని తెలిపేలా ఫోటోలు ప్రదర్శనలో ఉంచామని నిర్వాహకులు తెలిపారు.

## ఫుడ్స్ ఫ్యాక్టరీలో విద్యుత్ ఖర్చుల తగ్గింపు

**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):**నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీలో విద్యుత్ ఖర్చులను తగ్గించాలని, కాలుష్య నివారణకు కృషి చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. ఈ నేపథ్యంలో టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీశ్ రెడ్డితో కలిసి ఫుడ్స్ ఫ్యాక్టరీని రాజీవ్ సాగర్ సందర్శించారు. ఈ సందర్భంగా మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లులు పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడున్న ప్లాంట్‌కు అదనంగా మరో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేస్తే విద్యుత్ ఖర్చులు దాదాపు 50 శాతం తగ్గుతాయని అన్నారు. ఆ డబ్బులను సంస్థ అభివృద్ధి కొరకు వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు. సౌర విద్యుత్ వల్ల మనకు కావాల్సిన విద్యుత్‌ను మనమే తయారు చేసుకోవడంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని కొంత మేర తగ్గించవచ్చని వివరించారు. ఇందుకోసం టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డితో కలిసి ఫ్యాక్టరీని సందర్శించినట్లు తెలిపారు. సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది. టీఎస్ రెడ్కో ఏ విధంగా సాయం చేస్తుందో అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ జీఎం విజయలక్ష్మి, హెచ్‌ఆర్ మేనేజర్ కృష్ణవేణి, వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, ప్రాసెస్ మేనేజర్ ఏలమంద, పర్చేస్ మేనేజర్ వెంకటయ్య, డిప్యూటీ మేనేజర్లు కోటేశ్వరావు, బాబుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):** స్మగ్లర్లు రోజు రోజుకు తెలివిమీరిపోతున్నారు. కొత్తదారులు వెతుక్కుంటూ అడ్డదారులు తొక్కుతున్నారు. కస్టమ్స్ అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వాళ్ల కళ్లు కప్పి బంగారం తరలించేందుకు



ప్రయత్నిస్తున్నారు. రకరకాల పద్ధతుల్లో బంగారం తరలిస్తూ.. చివరికు పోలీసులకు చిక్కుతున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో భారీగా బంగారం పట్టుబడింది. దుబాయి నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ ప్యాసింజర్ వద్ద కోటి 38 లక్షలు విలువ చేసే 2 కిలోల బంగారాన్ని ఎయిర్ పోర్ట్ కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ప్రయాణికుడిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నారు.

# తెలంగాణ అభివృద్ధి నమూనాతో దేశాభివృద్ధి

**దేశానికి ఇక బిఆర్‌ఎస్సే శ్రీరామరక్ష**

**పార్టీలో చేరిన వారికి కండువా కప్పిన మంత్రి వేముల**

**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రగతి దేశానికి నేడు రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ లాగే తమకు అభివృద్ధి కావాలని దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని, బీఆర్‌ఎస్ తోనే దేశ పురోగతి సాధ్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని మంత్రి పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జనరంజక పాలన, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు సింగరి హేమంత్, వారి అనుచరులు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) పార్టీ దేశ నవ శకానికి నాంది పలుకనున్నదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్



నాయకత్వమే దేశానికి శ్రీరామరక్ష అని, ఎర్రకోట మీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశా ముఖ్యమంత్రి సంకల్పం గొప్పదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యాన్ని ముద్దాడి తీరుతాడని పేర్కొన్నారు. ఎర్రకోట మీద గులాబీ జెండా రెపరెపలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెంజర్ల సర్పంచ్ ఆకుల రాజారెడ్డి, ముప్కాల్ మండల ఎంపీపీ సామ పద్మా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సంక్షేమమే బిఆర్‌ఎస్ లక్ష్యం

**తెలంగాణలో గుణాత్మకమార్పు ఏదో చెప్పాలి**

**మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు విమర్శలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్10(ప్రజామంటలు):** తెలంగాణ సమ స్యలు, ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించ డానికి బీఆర్‌ఎస్ పెట్టారని బీజేపీ మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు



మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ ముందు రైతు రుణమాఫీ చేసి ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అబ్ కి బార్ బి మెరా పరివార్ కా సర్కార్ కావాలని కేసీఆర్ కోరుకుంటున్నారని విమర్శించారు. రైతుల కోసం కాదు.. తన పరివారం కోసమే బీఆర్‌ఎస్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు తన కుటుంబానికి ఉన్న ఆకాంక్షల కోసం బీఆర్‌ఎస్ పెట్టారన్నారు. తెలంగాణలో శాంతి భద్రతలు లేవని.. అత్యాచారాలు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో ఏ గుణాత్మక మార్పు వచ్చిందో చెప్పాలని అడిగారు. కేంద్ర పథకాలు కేసీఆర్ ప్రజలకు చేరువకానీయడం లేదని మండిపడ్డారు. టీఆర్‌ఎస్‌కు వీఆర్‌ఎస్ ఇస్తారనే భయంతో బీఆర్‌ఎస్ తీసుకువచ్చారని బీజేపీ నేత యెద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల సమస్యలు, ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్‌ఎస్ పార్టీ పెట్టారని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు విమర్శించారు. కేసీఆర్ ముందు రైతు రుణమాఫీ చేసి ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అబ్ కీ బార్ బీ మేరా పరివార్ కా సర్కార్ కావాలని కేసీఆర్ కోరుకుంటున్నారని చెప్పారు. కేంద్ర పథకాలు ప్రజలకు చేరకుండా చేస్తున్న కేసీఆర్.. రాష్ట్రంలో ఏ గుణాత్మక మార్పు వచ్చిందో చెప్పాలని రామచంద్ర రావు నిలదీశారు. టీఆర్‌ఎస్ కు వీఆర్‌ఎస్ ఇస్తారనే భయంతోనే బీఆర్‌ఎస్ తీసుకువచ్చారని రామచంద్రరావు సటైర్ వేశారు. కేసీఆర్ కలలు కలలుగానే మిగిలిపోతాయని బీఆర్‌ఎస్ ఎన్నటికీ జాతీయపార్టీ గుర్తింపు పొందదని చెప్పారు. రైతులు బీజేపీ వెంట ఉన్నారన్న ఆయన... రైతు సమస్యలను బీజేపీ పరిష్కరిస్తుందని అన్నారు. ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీగా మారేకన్నా ముందే టీఆర్‌ఎస్ అవినీతి జాతీయ స్థాయికి చేరిపోయిందని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందలేవన్న ఆయన... ఆప్ కు జాతీయ పార్టీగా గుర్తింపు రావడానికి 12 ఏండ్లు పట్టిన విషయాన్ని గుర్తు చేశారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కబ్జాలు దారుణం

**ఎల్బీనగర్‌లో ఖాళీ భూముల కబ్జా : రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):**ఎల్బీనగర్ నియోజక వర్గంలో ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేస్తున్నారని, అధికారులు,ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కలిసి ప్రభుత్వ భూములను స్వాహా చేస్తున్నారని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఎల్బీ నగర్ కార్పొరేటర్లు ఆరోపించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి భూ కబ్జాలు,అవినీతి బాగోతంపై వారానికి ఒక్కటి చొప్పున విడుదల చేస్తామని హెచ్చరించారు. మన్సూరాబాద్ లోని సర్వే నెంబర్ 51/2 జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న రెండు ఎకరాల 10 గుంటల భూమిని ఆబ్కారీ శాఖకు కేటాయించడం జరిగిందని ఆ భూమిపై కన్నేసిన ఎమ్మెల్యే బినామీలతో కబ్జా చేశారని ఆరోపించారు. 2019లో ప్రభుత్వ భూమి అని నోటీస్ ఇచ్చి తిరిగి ఆ భూమికి డోర్ నంబర్లు కేటాయించారన్నారు. 2021 లో జోనల్ ఆఫీస్ లో జోనల్ కమిషనర్ దగ్గర తమకు డోర్ నెంబర్లు ఉన్నాయని చెప్పి షెడ్ కి పర్మిషన్ తీసుకున్నారని ఆబ్కారీ శాఖకు కేటాయించిన రెండు ఎకరాల భూమి ఇప్పటికీ ధరణిలో ఆబ్కారీ భూమి అని చూపిస్తుందన్నారు. రూ. 100 కోట్ల ప్రాపర్టీని ఎవ్వరికీ తెలియకుండా చడిచప్పుడు కాకుండా స్థానిక ఎమ్మెల్యే ప్రమేయంతో ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సామరంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రమేయం లేకుండా ఎలా కబ్జా చేస్తు?న్నారని అందులో అధికారుల పాత్ర కూడా ఉందని ఆరోపించారు. దీనిపై రెవిన్యూ,ఏసీబీ సమగ్ర విచారణ చేసి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని తెలిపారు. ఎల్బీనగర్ ప్రజలకు ప్రతి అవినీతి పై ప్రతి వారం ఎపిసోడ్ గా ఒక్కొక్కటిగా సీడీలు రూపంలో తాము విడుదల చేస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని... ఇక్కడ మాత్రం అలా జరగడం లేదన్నారు. ఎమ్మెల్యేనే కబ్జాలకు పాల్పడుతుంటే ఎవ్వరికి చెప్పుకోవాలన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ఆస్తులు కాపాడుకొంటామని తెలియజేస్తున్నామన్నారు. 30 సంవత్సరాల క్రితం ఆబ్కారీ శాఖకు కేటాయించిన భూమి రెండేళ్లలోనే అవకతవకలు జరుగుతున్నాయని సామ రంగారెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు ప్రభుత్వ భూమి, తెలంగాణ ఏర్పడినప్పుడు ప్రవేట్ భూమి ఎలా అవుతు ందన్నారు. ప్రజల అవసరాల కోసం ఎమ్మెల్యే పార్టీ మారలేదని ఆయన స్వార్థం కోసం కబ్జాలకోసం మాత్రమే పార్టీలు మరి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అధికారులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కనుసన్నల్లో మాత్రమే పని చేస్తున్నారని పేర్కొన్నారు. కబ్జాలకు గురైన భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేటాయించాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామని సామరంగారెడ్డి స్పష్టం చేశారు.

## బిఆర్‌ఎస్ ప్రకటనతో భయం పట్టుకుంది

**బిజెపిపై రవీందర్ సింగ్ విమర్శలు**

**కరీంనగర్,డిసెంబర్10(ప్రజామంటలు):**టీఆర్‌ఎస్ బీఆర్‌ఎస్‌గా మారడంతో కొంతమంది నాయకులకు భయం పట్టుకుందని సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ అన్నారు. దేశాన్ని పాలించడానికి సీఎం కేసీఆర్ రాబోతున్నారని చెప్పారు. బండి సంజయ్‌కు రాష్ట్రంలో ఎన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయో కూడా తెలీయదని విమర్శించారు. బండి సంజయ్ ఎన్ని పాదయాత్రలు చేసిన ఒరిగేదేమిలేదని విమర్శించారు. దేశం మొత్తం కేసీఆర్ వైపు చూస్తోందని రవీందర్ సింగ్ అభిప్రాయపడ్డారు. కేసీఆర్ జాతీయ పార్టీ ప్రకటన తర్వాతే బీజేపీ పాలనలో మార్పు వస్తోందని చెప్పారు. తెలంగాణను ఆంధ్రలో కలిపే కుట్ర జరుగుతోందని.. దాన్ని సహించే ప్రసక్తేలదేని తేల్చి చెప్పారు. బండి సంజయ్, షర్మిల



కుట్రపూరితంగా పాదయాత్రలు చేస్తున్నారని రవీందర్ సింగ్ విమర్శించారు.

## కెసిఆర్‌కు తెలంగాణ బంధం తెగింది

**దేశాన్ని మోసం చేయడానికే అన్న జీవన్ రెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్10(ప్రజామంటలు):** సిఎం కెసిఆర్‌కు తెలంగాణతో బంధం తెగిపోయిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. టిఆర్‌ఎస్ పోయి బిఆర్‌ఎస్ రావడంతో తెలంగాణ అన్నది లేకుండా పోయిందన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కబంధాల నుంచి తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. కేసీఆర్, కుమారస్వామి ది స్వార్థ కలయికని, దేవేగౌడ ను పీఎం, కుమారస్వామిని సీఎం చేసింది కాంగ్రెస్‌అని అన్నారు. వ్యవసాయ సబ్సిడీలు తొలగించిన కేసీఆర్.. 'అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్' అంటే ఎవరూ నమ్మరన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చినట్లు నిరూపిస్తే.. కేసీఆర్‌కు



పాలాభిషేకం చేస్తానని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ పేరు మార్పు చెయడం అంటే టీఆర్‌ఎస్ పార్టీని రద్దు చేయడమేనని జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణకు కాపల కుక్కగా ఉంటానని టీఆర్‌ఎస్ పెట్టారని తెలంగాణాని దోచుకొని.. ఇప్పుడు దేశాన్ని దోచుకోవడానికి బీఆర్‌ఎస్‌తో కేసీఆర్ వెళుతున్నారని విమర్శించారు. సీఎం రైతు రుణమాఫీ చేయలేదని, పంట బీమా పథకం లేదని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పథకాల్ని కొనసాగిస్తూ రైతు బంధు ఇవ్వాలని, రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. కవితకి 160 కింద నోటీసులు ఇవ్వడం కాదు.. 41 ఎ కింద నోటీసులు ఇవ్వాలన్నారు. సిట్ దూకుడుగా ముందుకు వెళుతుంటే .. సీబీఐ ఉదాసీనంగా ముందుకు వెళుతోందని జీవన్ రెడ్డి విమర్శించారు.

## బెంగళూరులో 16న శ్రీనివాస కళ్యాణం

**భారీగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**

**తిరుపతి,డిసెంబర్10(ప్రజామంటలు):** బెంగుళూరు మహానగరంలో ఈ నెల 16న శ్రీనివాస కల్యాణం జరుపనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ 16 న సాయంత్రం 6నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీవారి కల్యాణం జరుగనున్నది. ఈ నేపథ్యంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. బెంగళూరు రాంనగర్ స్టేడియంలో వేదిక నిర్మాణం, విద్యుత్, పుష్పాలంకరణలు, భద్రత ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించారు.



స్వామి కల్యాణం సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనునన కార్యక్రమాల పై అధికారులకు దిశ నిర్దేశర చేశారు. టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసు అధికారులతో చర్చించి అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బ్యారికేడ్లు, వీఐపీల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భక్తులు కూర్చునేందుకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించారు. జేఈఓ సమీక్షలో ఎస్ఈ జగదీశ్వర రెడ్డి, వీజీఓ మనోహర్, డీఈ రవిశంకర్ రెడ్డి, శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి, శ్రీనివాస కల్యాణం దాత, మాజీ ముఖ్యమంత్రి కుమార స్వామి ప్రతినిధి అశ్విన్, బెంగుళూరు పోలీసు అధికారులు పాల్గొన్నారు.oo

## కెసిఆర్‌ను తిట్టడానికే బండి యాత్ర

**విమర్శలపై మండిపడ్డ ఎమ్మెల్యే విద్యాసాగర్**

**జగిత్యాల,డిసెంబర్10(ప్రజామంటలు):** ప్రజా సంగ్రామ పాదయాత్రలో సీఎం కేసీఆర్‌ను విమర్శించడం తప్ప బండి సంజయ్ చేసేదేమీ లేదని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లాలో నిర్వహిస్తున్న పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ పై చేసిన ఆరోపణలను కోరుట్ల టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు తీవ్రంగా ఖండించారు. పార్లమెంటు సభ్యుడై ఉండి ముఖ్యమంత్రిని వాడు, వీడు అంటూ మాట్లాడడం సరికాదన్నారు. లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ



కవిత జైలుకెళ్తారంటూ బండి సంజయ్ మాట్లాడుతున్నారని, తప్పు చేస్తే కవితైనా, ఇంకెవరైనా జైలుకు వెళ్లాల్సిందేనని అన్నారు. నిజంగానే తప్పు చేస్తే జైలుకెళ్లడానికైనా వారు సిద్ధమని చెబుతున్నా.. మళ్లీ ఎందుకు విమర్శలు చేయడమని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే ఏం చేస్తారో పాదయాత్రలో చెప్పడం లేదన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిలో 10 శాతమైనా బీజేపీ పాలిత రాష్టాల్లో జరిగిందా..? ఒకవేళ నిరూపిస్తే తాము తలవంచుకుంటామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కోసం దేశం ఎదురు చూస్తోందన్నారు. తెలంగాణతో కేసీఆర్ కు బంధం తెగిపోయిందని బండి సంజయ్, రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నట్లు చెప్పారు. కోరుట్ల నియోజకవర్గంలో వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలకు రూ.14.83 కోట్లు మంజూరు అయ్యాయని మ్మెల్యే విద్యాసాగర్ రావు చెప్పారు. జనవరిలోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని చెప్పారు. తాను పద్మశాలీలకు అన్యాయం చేశానని బండి సంజయ్ ఆరోపించడం సరికాదన్నారు. మొదటి నుండి ఖాదీ బోర్డు చైర్మన్ ఎలా ఎన్నుకున్నారో అలాగే తనను ఎన్నుకున్నారని చెప్పారు. తాను పద్మశాలీల నుండి పదవి లాక్కోలేదన్నారు.

### రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్

## చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌కు సన్మానం

**కరీంనగర్ డిసెంబర్ 10 ( ప్రజామంటలు):** రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన సర్దార్ రవీందర్ సింగ్ కి కరీంనగర్ లోతెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్



ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం జరిగింది చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులందురూ నాకు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని నాయీబ్రాహ్మణుల సంక్షేమ కోసం, ఇకముందు కూడ మీలో ఒకడిగా మీ సమస్యల పరిష్కారం నా వంతు కృషి చేస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజేయ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి నడిగొట్టు కుమార్, నగర కోశాధికారి శ్రీరాముల రమేష్, రాష్ట్ర నాయకులు శ్రీరాముల శ్రీకాంత్, మనకోండుర్ నాయకులు అదిములం మహేష్, జిల్లా నాయకులు గర్శకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

### మండల యువజన కాంగ్రెస్

## అధ్యక్షులుగా మిట్టపల్లి ఆదర్శ్

**చిగురుమామిడి డిసెంబర్ 10 (ప్రజామంటలు):** యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియాగమాకం గత ఎనిమిది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తీసుకెళ్తూ ఎన్నో కార్యక్రమలు అరెస్ట్ లు అలుపెరుగనిపోరాటం చేసిన



సహకరించిన పెద్దలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ కి కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కి హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి కి, జిల్లా కార్యదర్శి చిటమలు రవీందర్ కి జిల్లా నాయకులు సత్యనారాయణ రెడ్డి, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ బోయిన సురేష్ కి, మండల పార్టీ కమిటీకి కి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలియచేశారు. నాపై నమ్మకంతో నా వంతు కృషిగా పార్టీ బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని కార్యక్రమాలలో పాల్గొని ఇంకా యూత్ నీ పార్టీ లోకి పెద్ద సంఖ్యలో తీసుకువస్తానని పార్టీకి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

### రామకృష్ణ కళాశాల ఫుడ్ సైన్స్

## విద్యార్థుల పారిశ్రామిక క్షేత్ర పర్యటన

**జగిత్యాల డిసెంబర్ 10 (ప్రజామంటలు):** స్థానిక రామక్రిష్ణ డిగ్రి,పి.జి.కళాశాల ఫుడ్ సైన్స్ విద్యార్థులు ఈరోజు పారిశ్రామిక క్షేత్ర పర్యటన చేసారు. అందులో భాగంగా హైదరాబాద్ లోని "డాల్ఫిన్ ఫుడ్ ఇండస్ట్రీ" సందర్శించారు. వివిధ ఆహార



పదార్థాల ఉత్పత్తి ప్రక్రియ లోని వివిధ దశలను, అత్యాధునిక యంత్రాల పనితీరు ను మరియు ప్యాకింగ్ విధానాలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించి అనుభవ జ్ఞానాన్ని పొందారు. విద్యార్థులకు మార్గదర్శనం చేసేందుకు గాను కళాశాల అధ్యాపకులు జి. శ్రవణ్, మానస, అనూష మరియు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రామక్రిష్ణ విద్యాసంస్థల చైర్మెన్ యాద రామక్రిష్ణ, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, పి. జి. ప్రిన్సిపాల్ వెంకట రమేశ్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

### సర్దార్‌కి శుభాకాంక్షలు

## తెలిపిన మైనారిటీ నాయకులు

**జమ్మికుంట డిసెంబర్ 10 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ గా సర్దార్ రవీందర్ సింగ్ ను నియమించినందుకు, శనివారం జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ శుకురోద్దీన్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....



తెలంగాణ రాష్ట్రము లో నిఖరసైనా ఉద్యమ కారులకు గుర్తించి పదవులు కట్టబెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు ప్రత్యేక ధన్యవదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు మహమ్మద్ భాషీర్ భాయ్, మొహమ్మద్ అంకూస్, మొహమ్మద్ షఫీ, నోమాన్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ బిజెపిలో ఆశా కిరణంగా బేజాడి....!

**పార్టీలకు అతీతంగా యువతలో ప్రత్యేక గుర్తింపు**

**బీసీ సామాజిక వర్గం నుండి బలమైన నాయకుడు**

**టీవీ చర్చలు సోషల్ మీడియా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా యువతలో ప్రత్యేక గుర్తింపు**

**బలమైన రాజకీయ నేపథ్యం కలిసొచ్చే అంశం**

**జనగామ అసెంబ్లీలో బిజెపి గెలుపు కోసం తీవ్రమైన కసరత్తు**

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న వైనం..**

**బీసీలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ కలిసి వచ్చే అంశం..**

**జనగామ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ కేంద్రంలో రెండు పర్యాయాలు వరుసగా అధికారంలోకి వచ్చినప్పటికీ ఇటీవలే రాష్ట్రంలో కూడా ఓట్లు సీట్లు ఉప ఎన్నికలలో బిజెపికి ఆదరణ పెరిగింది. పార్టీ పట్ల ఉన్న ఆదరణ విస్తృతంగా ప్రజల్లో ఉన్న అభిమానాన్ని ఓట్ల రూపంలో తీసుకురావడంలో విఫలం అవుతున్నట్లు పేర్కొనవచ్చు. ఇటీవలే జనగామ జిల్లాలో జరిగిన బండి సంజయ్ పాదయాత్ర యువతలో పార్టీ పట్ల ఆదరణ పెంచింది. సామాన్య బడుగు జీవి కూడా బిజెపి నాయకత్వంపై ఆశలు పెంచుకుంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో టిఆర్ఎస్ పార్టీని బలంగా ఢీకొట్టే ఆర్థిక వనరులు గల నాయకుల లేమితో పార్టీ కొట్టుమిట్టాడుతుందని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ గ్రామాల్లో కూడా పార్టీకి నేడు ఆదరణ పెరుగుతుంది.

**బెజాడి బీరప్ప వ్యూహాత్మకంగా ముందుకు**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన కురుమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి బెజాడి బీరప్ప



విద్యార్థి దశలోనే నిజాం కాలేజ్ ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో ఏబీవీపీలో జాతీయ వాదంపై విద్యారంగ సమస్యలపై తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు నిర్మించారు. సొంత గ్రామంలో మూడు దశాబ్దాలకు పైగా తన కుటుంబ సభ్యులు సర్పంచులుగా వివిధ హోదాల్లో ప్రజా సేవ చేయడం కలిసొచ్చే అంశం నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కుటుంబానికి విస్తృతస్థాయి పరిచయాలు కలవు. హైదరాబాద్ నగరంలో చార్టెడ్ అకౌంట్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ జనగామ ప్రాంతంలోని అనేకమంది పేద విద్యార్థులకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ తన వంతు సహాయం చేస్తున్నాడు. కోవిడ్ కష్టకాలంలో కూడా జనగామ జిల్లా వ్యాప్తంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వర్తించాడు. టీవీ చర్చలు సోషల్ మీడియాతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు. వివిధ తెలుగు ఛానల్ లలో బిజెపి ప్రవేశపెట్టిన పథకాలు పార్టీ విధానాలపై డెబిట్ల రూపంలో బలంగా తన గలాన్ని వినిపించడంతో అధిష్టానం వద్ద మంచి గుర్తింపు లభించినట్లు సమాచారం. సోషల్ మీడియాలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలు అభిమానులను సంపాదించుకున్నారు జనగామ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బూత్ కమిటీలో ఏర్పాటు చేసుకుంటూ యువత లక్ష్యంగా అవగాహన కేంద్ర పథకాలను వివరించడం యువ సమ్మేళనాలను నిర్వర్తించడం ద్వారా ప్రజల్లోకి బలంగా వెళ్లడం జరుగుతుంది.

**కలిసొచ్చే సామాజిక వర్గం:**

నియోజకవర్గంలో బీసీ గొల్ల కురుమ సామాజిక వర్గం బలమైనది కావడం స్థానిక నినాదంతో ముందుకు వస్తూ ఉండడం బాగా కలిసి వచ్చే అంశంగా జనగామ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తుంది. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో ఏర్పడినటువంటి కూడా బీసీలకు టికెట్లు కేటాయించడం తక్కువ అని చెప్పవచ్చు. ప్రతి గ్రామంలో గొల్ల కురుమ కులస్తులు ఉండడం ఏ రాజకీయ పార్టీ కూడా కురుమలకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడం బీరప్పకు మద్దతుగా యాదవ కురుమ సంఘాలు సైతం మద్దతు తెలుపుతూ ఉండడం సానుకూల అంశంగా భావిస్తున్నారు .రాబోయే రోజుల్లో జనగామ గడ్డపై కాషాయపు జెండా ఎగురవేయడానికి ప్రజల్లోకి వస్తున్నట్లు బెజాడి బీరప్ప చెప్పడం గమనార్హం.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**మానవ హక్కుల పరిరక్షణనే ధ్యేయం**

**రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు**

**జగిత్యాల డిసెంబర్ 10 (ప్రజామంటలు):** జాతీయ మానవ హక్కుల మండలి వ్యవస్థాపకులు పలక సంపత్ కుమార్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమం తిప్పన్నపేట శివారులో గల సూర్య గ్లోబల్ హై స్కూల్ లో శనివారం నిర్వహించారు. విద్యార్థులకు మానవ హక్కులు, మానవ మనుగడకు ఎంత ప్రాముఖ్యమో తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఐల్నేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబర్ 10న ప్రపంచ మానవ హక్కుల ప్రకటనను ప్రకటించిందన్నారు. అన్ని చట్టపరమైన అంశాల్లో సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రపంచ దేశాల ప్రతినిధులు రెండు సంవత్సరాలు అధ్యయనం చేసి ఈ మానవ హక్కుల ప్రకటనను రూపొందించారని వివరించారు. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ ఏ విధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కులతోపాటు చిత్ర హింసలు, క్రూరత్వం, వెట్టిచాకిరీ, బానిసత్వం, మానవ అక్రమ రవాణా నుండి రక్షణ పొందే హక్కులు, మానవాళి స్వేచ్ఛగా జీవించుట హక్కు మొదలైన వాటిని మానవ హక్కులుగా ఐరాస ప్రకటించిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఎలాంటి వివక్ష లేకుండా ఈ హక్కులను పొందుటకు మానవ హక్కుల పరిరక్షణ కోసం 19993లో భారత ప్రభుత్వం చట్టం తీసుకవచ్చి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేయడంతోనే రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ లు కూడ రూపొందాయని చెప్పారు. మీరు జన్మించిన ప్రాంతంలో గాని నివసించే ప్రాంతంలో గాని మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు స్వేచ్ఛ కోసం, సమానత్వం



సామాజిక న్యాయం కోసం, చెయ్యెత్తి చాటి మానవ హక్కులను కాపాడుకోవాలని సూచనలు చేశారు. జాతీయ మానవ హక్కుల మండలి సంస్థ సభ్యులు ప్రతి జిల్లాలో ఉన్నారని వారి దృష్టికి తీసుకరావాలని కోరారు. గతంలో మా సంస్థ చాలా సమస్యలను సుమోటోగా తీసుకొని బాధితులకు అండగా నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాస మహేష్, జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం, కన్వీనర్ కొక్కుల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొంద్ర బీమేష్, కోశాధికారి సంతోష్, సూర్య గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ బోయినిపల్లి శ్రీధర్ రావు, ప్రముఖ సామాజికవేత్త ఎర్ర నరేష్, శరత్, పృథ్వి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎచ్ఎస్ మాతృదర్శన్ ట్రస్ట్ గ్రామీణ క్రీడలు

**జనగామ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** ఐఎచ్ఎస్ మాతృదర్శన్ ట్రస్ట్ పసరమడ్ల ఆధ్వర్యంలో స్వాతంత్రోద్యమ నాయకుడు అయిన శ్రీ మహర్షి అరబిందో 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా గ్రామీణ యువతను క్రీడలలో ప్రోత్సహించడానికి ఆరో క్రీడలను ఈ నెల 8 నుండి 10 తారీఖులలో నిర్వహించారు. ఈ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ అడిషనల్ డైరెక్టర్ – అఫ్ ఎంప్లాయిమెంట్ శ్రీ రాఘవ రావు పాల్గొని తాను 89 ఏండ్ల వయస్సులో కూడా తన పని తానే చేసుకుంటున్నానని, ఏ బి.పి. లు, షుగర్ లు రాలేదని, తన ఆరోగ్యానికి ఆటలే కారణమని, నేటి యువత టెక్నాలజీ మాయలో పడి ఆటలకు దూరమవుతున్నారని, దేహం గట్టిగ లేకపోతే దేశాన్ని ఉద్ధరించలేరంటూ యువతకు సందేశాన్ని అందించారు. మరో ముఖ్య అతిథి లక్ష్మణాచారి మాట్లాడుతూ.... శ్రీ అరబిందో జీవితం యువతకు ఆదర్శమని, భరత మాత బిడ్డలుగా, నేతాజీ తమ్ముళ్లుగా, ఝాన్సీ రాణి చెల్లెళ్లుగా మన యువత ఎదగాలని చూచించారు. కబడ్డీ, వాలి బాల్, ఖో ఖో, రన్నింగ్, క్రాస్ కంట్రీ మారథాన్ వంటి పలు క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులందరికీ అథితులు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆరోబిందో ప్రభాకర్ రెడ్డి, అవంతి స్కూలు హన్మకొండ డైరెక్టర్ వెంకట్



రెడ్డి, ట్రస్ట్ మెంబెర్స్, కోచ్ రంజిత్, సత్య, హెచ్ ఎం కిరణ్మయి,ట్రస్ట్ పి ఆర్ ఓ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

# సనత్ నగర్ కాంగ్రెస్ ఖాళీ కాలేదు

**విధేయులైన కార్యకర్తలం ఇంకా ఉన్నాం**

**బన్సీలాల్ పేట కాంగ్రెస్ నేతల సమావేశం**

**సికింద్రాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** సనత్ నగర్ కాంగ్రెస్ ఖాళీ కాలేదని, దశాబ్దాలుగా పార్టీకి విధేయులుగా ఉన్న కార్యకర్తలం చాలా మంది ఉన్నామని, ఒకరిద్దరు నాయకులు కాంగ్రెస్ ను వీడి వేరే పార్టీలకి వెళ్ళినంత మాత్రాన పార్టీ ఉనికికి నష్టముండబోదని బన్సీలాల్ పేట కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం పార్టీ సీనియర్ నేత మల్లం రమేశ్ నివాసంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. తామందరం ఇంకా కాంగ్రెస్ లోనే ఉన్నామని, గతంలో అధికార పదవులు అనుభవించి, నియంతగా ఇన్నాళ్ళు వ్యవహరించిన కొందరు స్వార్థ నాయకులు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కన్నతల్లి లాంటి పార్టీని వీడి, వేరే పార్టీలోకి వెళ్ళడం వారి నైతికతను తెలుపుతుందన్నారు. ఇకపై స్వేచ్ఛగా, మరింత ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీ కోసం తాము పనిచేస్తామని వారు ప్రకటించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మల్లం రమేష్, డాక్టర్ శివకుమార్ లాల్, ఏబీ వేదప్రకాశ్, సీపీ శంకర్, ఐతే చిరంజీవి, పార్శి మహేశ్, పి. శ్రీహరి, రాజేశ్వర్, డి. శ్రీనివాస్, వి.ఎస్. నారాయణ, బి. యాదగిరి, ఎండి అశ్వక్, ఎం. దశరథ్, పి.



దుర్గేష్, పి. రాజేందర్, టి. రాజేంద్ర, ఎంఎం రాజు, జి. లక్ష్మణరావు, జివెల్ రమేష్ బాబు, ఎన్. వి. టెల్ కే దానయ్య, పీఎం జగదీశ్వర్, జి షా ముదిరాజ్, బి. రాజేష్, కాంతారావు, ఏ. శంకర్ ముదిరాజ్, వై. మల్లేష్ యాదవ్, కె.వి. శ్రీనివాస్, పి. చంద్రశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్

## పోటీల్లో చందనకు సిల్వర్ మెడల్

**సికింద్రాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** 6 వ ఎలైట్ వుమెన్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 66-70 కిలోల వేయిట్ కేటగిరి పోటీల్లో సికింద్రాబాద్ పద్మారావునగర్ కు చెందిన సర్దార్ పటేల్ కాలేజీ డిగ్రీ ఫైనల్ ఇయర్ స్టూడెంట్



పెంటుకర్ చందన సిల్వర్ మెడల్ గెలుచుకొంది. హైదరాబాద్ లోని షేక్ పేట్ జీ.హెచ్.ఎమ్.సీ. స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన పోటీల్లో రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావుగౌడ్ చందన కు సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ ను అందచేశారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని చందన ను అభినందించారు. కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ మనోజ్ రెడ్డి, తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ బీ డీ. మన్మోహన్, సెక్రటరీ పి. రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.వినేశ్ బాబు,షేక్ పేట్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పత్తి పంట దిగుబడి పరిశీలన

**ఎల్కతుర్తి డిసెంబర్ 10 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో పంట కోత ప్రయోగాలలో భాగంగా పత్తి పంట దిగుబడిని అంచనా వేసే కార్యక్రమం మండల ప్రణాళిక గణాంక అధికారి ఓ. ఉదయశ్రీ ఆధ్వర్యంలో



చేపట్టారు.శనివారం మండలంలోని జీలుగుల గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించగా హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బి.సత్యనారాయణ రెడ్డి హాజరై పంట దిగుబడి అంచనా వేసే విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసుకుని ఆ గ్రామాలలోని ఇద్దరి రైతులను ఎంపిక చేసి వారు పండించే పత్తిని అంచనా వేయడం ద్వారా మండలంలో వచ్చే పత్తి దిగబడిన అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే మండలాలలో అంచనా వేసిన దిగుబడి గణాంకాలను బట్టి జిల్లా మొత్తంలో దిగుబడిన అంచనా వేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిలుగుల గ్రామ రైతులు పాల్గొన్నారు.




జగిత్యాలలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన టాలెంట్ టెస్ట్ పరీక్షలు. ఉత్సాహభరితంగా పలు పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకాదర్శి వంశీ పవన్, నాయకులు సందీప్, నవీన్, సులేమాన్, సుకుమార్ తదితరులు

## జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ సంఘం
# అధ్యక్షుని నిజాయితీకి సాల్యూట్

**జగిత్యాల 10 డిసెంబర్ (ప్రజామంటలు):** పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో ఉన్న ఎస్బిఐ ఏటీఎం లో డబ్బులు డ్రా చేయడానికి వెళ్ళిన




సందర్భంలో ఏటీఎం మిషన్ లో అప్పటికే ఉన్న డబ్బులు రూ. 9000 గమనించి డబ్బులను నిజాయితీగా జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ అందచేసిన పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రకాష్ ఆయన్ను అభినందించారు. ఆయన వెంట పిఆర్టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు కూడా ఉన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి
# అధికారిక ప్రకటన చేసిన ఎమ్మెల్యే

### హర్షం వ్యక్తం చేసిన అంబేద్కర్ వాదులు

**భీమదేవరపల్లి డిసెంబర్ 10 (ప్రజామంటలు):** మండలములో అంబేద్కర్ భవన నిర్మాణానికి దళిత సంఘాలు చేసిన విజ్ఞప్తి మేరకు హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ భవన నిర్మాణం పై శనివారం అధికార ప్రకటన చేశారు.



మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు, భవిష్యత్ తరాలకు వివాహాది శుభకార్యాలకు రెండు ఎకరాల అనువైన స్థలాన్ని కేటాయించి ప్రభుత్వ నిధులతో భీమ్ కళ్యాణమంటపం నిర్మించాలని దళిత సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్, జడ్పిటిసి, గత సంవత్సరమే కోరడం జరిగింది. ఈ మేరకు సానుకూలంగా స్పందించి తాసిల్దార్ తో మాట్లాడి తగిన స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొా%. త్వరలోనే భూమి పూజ, శంకుస్థాపన చేద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొమురయ్య, డ్యాగల సారయ్య, గద్ద సమ్మయ్య, సంగ సంపత్, మాడిశెట్టి కుమారస్వామి, చెప్యాల ప్రకాష్, కండే సుధాకర్, కండె రమేష్, రేణికుంట్ల బిక్షపతి, అంబాల చక్రపాణి, మ్యాక లాజరస్, సిద్ధమల రమేష్, బొల్లంపల్లి ప్రకాష్, పచ్చునూరి కరుణాకర్, గుగులోతు వీరన్న, ఏరుకొండ నరసింహస్వామి, పార్దుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపులో
# 452 మందికి మెడికల్ టెస్టులు

### ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

**సికింద్రాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ సిక్ విలేజ్ లోని ఓల్డ్ మడ్ ఫోర్ట్ లోని తిరు తిలకంతమన్ దేవాలయ ఆవరణలో శనివారం కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సీబిలిటి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు పద్మారావునగర్ లోని జనహిత సేవా



ట్రస్ట్ ప్రతినిధి నర్సింహామూర్తి తెలిపారు. నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన పలు వైద్య విభాగాలకు చెందిన డాక్టర్లు శిభిరాన్ని సందర్శించిన 452 మందికి ఈసీజీ, బీపీ, రక్త, డయాబెటీస్, ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసన్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ మెంబర్స్, కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కార్పొరేట్ ఎఫైర్స్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వైస్ ప్రెసిడెంట్ పీసపాటి రవికుమార్, జనహిత సేవా ట్రస్ట్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిభిరం నిర్వహించిన ఆర్గనైజర్స్ ను స్థానిక నాయకులు అభినందించారు.

# 400 బస్తాల పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**ఎల్కతుర్తి డిసెంబర్ 10 (ప్రజామంటలు):** నమ్మదగిన సమాచారం మేరకు డిసెంబర్ 9న ఎనిమిది గంటలకు ఎల్కతుర్తి పోలీస్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా బస్టాండ్ వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించగా టిఎస్ 03యూబి 7699 నెంబర్



గల డీసీఎం వ్యాను ఆపి తనిఖీ చేయగా 400 బస్తాల పిడిఎఫ్ బియ్యం, నూకలు అక్రమంగా వంగపాడు నుండి తాడికలకు రమణ చేస్తుండగా పట్టుకోవడం జరిగినది డీసీఎం వ్యాన్ డ్రైవర్ కొర్రపాటి శ్రావణ్ కుమార్ సన్నాఫ్ అంకంరావు గ్రామం శివనగర్ వరంగల్ ప్రవీణ్ కుమార్ సన్నాఫ్ వీరస్వామి గ్రామం వంగపాడు అనువారిపై ఎల్కతుర్తి ఎస్సై జె. పరమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వివేకానంద ఆలోచన
# విధానమే దేశానికి మార్గదర్శకం

### మాజీ మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు

**జగిత్యాల డిసెంబర్ 10 (ప్రజామంటలు):** స్వామి వివేకానంద ఆలోచన విధానమే దేశానికి మార్గదర్శకం అని మాజీ కేంద్రమంత్రి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు అన్నారు. ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా శనివారం గౌరీజీ యువ పురస్కార్ అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏబీవీపీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి నుండి జాతీయ కార్యదర్శి వరకు బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ జన మంచి గౌరీ శంకర్ స్మారకంగా ఏబీవీపీ తెలంగాణ శాఖ 2004 నుండి సామాజిక సేవా రంగంలో కృషిచేసిన 45 సంవత్సరాల లోపు యువతకు ఈ అవార్డును ప్రధానం చేస్తుంది. అవార్డు కింద 25 వేల రూపాయల నగదు తో పాటు ప్రశంశ పత్రాన్ని అందజేస్తారు. గౌరీజీ యువ పురస్కారము ఈ సంవత్సరానికి గాను హైదరాబాదుకు చెందిన శ్రావ్య రెడ్డికి అందజేశారు. శ్రావ్య రెడ్డి వి అండ్ షి అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఒంటరి మహిళల్లో ఆత్మవిశ్వాసం కల్పించి వారికి ఉపాధి కల్పించే ప్రాజెక్టులో గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తోంది. కరోనా సమయంలో నిరుపేదలకు, మురికివాడల్లో ఉండే ప్రజలకు ఆహారాన్ని అందజేయడమే కాకుండా ఉచితంగా శానిటైజర్లు, మాస్కులు అందజేసింది. ఆమె సేవలకు గాను పలు సంస్థలు అవార్డులు అందజేశాయి. గౌరీజీ యువ పురస్కారాన్ని శ్రావ్య రెడ్డి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం ఉస్మానియా యూనివర్సిటీలో లా కళాశాల అధ్యక్షునిగా పనిచేశానన్నారు. తాను ఏ స్థాయిలో ఉన్నప్పటికీ ఢిల్లీ కి రాజైన తల్లికి కొడుకు అన్న విధంగా ఎబివిపి నాకు తల్లీ లాంటిదని అన్నారు. మార్పు అనేది సహజమని మార్పు సమాజంలో జరగకపోతే మృత్యువు తో సమానం అన్నారు. వ్యక్తులు కూడా సమాజానికి అనుగుణంగా మార్పు చెందాలన్నారు. నేటి యువత భవిష్యత్ భవిత అని, దేశ పునర్నిర్మాణం లో యువత పాత్ర కీలకమని అన్నారు. మొదటి నుండి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రారంభం అయ్యి, ప్రధాని వరకు వెళ్ళా దన్నారు.సాధించాలనే తపన ఉంటే సాధించలేనిది అంటూ ఏది లేదని, యువత ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ దేశంలో కమ్యూనిజం, క్యాపిటలిజం పూర్తిగా విఫలమయ్యాయని ఈ దేశానికి సనాతన ధర్మమే శరణ్యమన్నారు. వివేకానంద ఆలోచన విధానమే ఈ దేశానికి మార్గదర్శనం అని కాలే కడుపు ఉంటే నువ్వేం ఆలోచించలేవు అనే విశ్వ జనీనా సిద్ధంతం కు నిర్వచనం ఇచ్చిన మహనీయుడు వివేకానంద అని అన్నారు. భారత దేశాన్ని కించపరిచేలా మాట్లాడే ఆలోచన విధానాన్ని మానుకోవాలన్నారు. మోదీ నాయకత్వం లో భారతదేశం జి-21 సమావేశాలకు ఆతిథ్యం ఇస్తుందని, ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. జి 20 సదస్సులో వసుదైక కుటుంబం, సర్వమత సమ భావన అనే భారతీయ విధానాన్ని ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం మనకు కలుగుతుందన్నారు.







భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో స్వేచ్ఛ, సమానత్వం తో పాటుగా, సౌభ్రాతృత్వం అనే పదాన్ని రాజ్యాంగ పీఠికలో చేర్చడం జరిగిందన్నారు. అంబేద్కర్ విగ్రహాలను స్టేట్యూ ఆఫ్ ఫ్రాటర్నిటి గా పిలవాలని విద్యా సాగర్ రావు అభిప్రాయపడ్డారు. కేసీఆర్ పెట్టె 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కూడా స్టాట్యూ ఆఫ్ ప్యాటర్నటి గా పిలవాలని తాను ముఖ్యమంత్రి కేసీఆర్ను కలిసి కోరుతానన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీజీ యువ పురస్కార్ అవార్డు గ్రహీత శ్రావ్య రెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జానారెడ్డి, ఝాన్సీ, రాష్ట్రీయ కళా మంచ్ జాతీయ సభ్యులు చక్రవర్తుల వేణు, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బయో మెడికల్ వేస్టేజిపై ప్రత్యేక అవగాహన సదస్సు

**జగిత్యాల డిసెంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల మాత శిశువు ఆరోగ్య కేంద్రానికి సంభందించిన బయో మెడికల్ వేస్టేజిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై అన్ని ఆధారాలతో గత వారం రోజులుగా పలు సోషల్ మీడియాలో, వార్త పత్రికలలో, అధికారులకు పోస్ట్ చేసి నివేదించగా తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రెటరీ నీతు కుమారి ప్రసాద్ ఐఏఎస్ స్పందించిన నేపథ్యంలో బయో మెడికల్ వేస్టేజిని ఇష్టానుసారంగా పారవేస్తున్న మాత శిశువు ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు (రామగుండం) ఆకస్మిక తనిఖీలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తనిఖీలు చేసిన వెంటనే మాత శిశువు ఆరోగ్య కేంద్రం అధికారులు అప్రమత్తమై ఈరోజు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కోసం వెంకట రమణ ఇన్సనరేటర్స్ కరీంనగర్ వారిచే, హాస్పిటల్ లో ఉత్పత్తి అయ్యే బయో మెడికల్ వేస్టేజిని వివిధ రూపాల్లో ఎలా విడదీసి నిల్వచేయాలి. బయో వేస్టేజి నిర్వహణకు కావలసిన విధివిధానాలు హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇలా ఎప్పుడైనా ఏ సమస్యను గుర్తించడంలో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు ఎంతైతే వాళ్ళ భాగస్వామ్యం ను చూపుతారో అంత కన్నా ఎక్కువగా ప్రభుత్వ సంస్థలు మరియు అధికారులు సరియైన చర్యలు చేపట్టాలి. ఏదో మొక్కుబడిగా కాకుండా బాధ్యతాయుతంగా నిత్యకృత్యంగా ప్రతీ చర్యపై నియంత్రణ మరియు పరిశీలన ఉండాలి. అవగాహన విధానము తూతూ మంత్రంలా కారాదు. ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు



పెడుతూ సిబ్బందికి తగు సూచనలు కల్పించడంలో ఉన్నత స్థాయి సిబ్బంది కూడా చొరవ తీసుకోవాలి. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న బాస ప్రకాష్ - సోషల్ వర్కర్ కి ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఆడ బిడ్డలకు ఆర్థిక భరోసా

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

**హుస్నాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలకు సంబంధించిన, హుస్నాబాద్ పట్టణానికి సంబంధించిన 196 మందికి 1 కోటి 96 లక్షల 22 వేల 736 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక అయిన కళ్యాణలక్ష్మీ పథకం ఆడపిల్లకు ఓ వరం లాంటిదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా, తెలంగాణ రాష్ట్రంలోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉంది. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదు. 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక్క లక్ష 116 రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నాం. అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పని చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో



నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అని ఎంఎల్ ఏ వొడితల సతీష్ కుమార్ పేర్కొన్నారు.

## యువజన కాంగ్రెస్ హన్మకొండ
# జిల్లా ప్రధాన కార్యదర్శిగా 'చిదురాల సురేష్'

**భీమదేవరపల్లి డిసెంబర్ 10 (ప్రజామంటలు):** యువజన కాంగ్రెస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భీమదేవరపల్లి మండలం ములుకనూరు పట్టణానికి చెందిన చిదురాల సురేష్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆదేశానుసారం యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రఘునాథ్ శనివారం నియామక పత్రం అందజేశారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, తన పైన నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై పోరాటాలు చేస్తానని తెలిపారు. తన పదోన్నతికి సహకరించిన కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## వాల్మీకి ఆవాసాన్ని సందర్శించిన
# మాజీ గవర్నర్ సి.హెచ్. విద్యాసాగర్ రావు

**జగిత్యాల డిసెంబర్ 10 (ప్రజామంటలు):** పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి సేవా భారతి ఆధ్వర్యంలో వాల్మీకి ఆవాసము నిర్వహించడం జరుగుతుంది. ఇందులో గ్రామీణ నిరుపేద విద్యార్థులు చదువుకోవడం జరుగుతుంది. ఆవాసంలో 43 మంది విద్యార్థులు ఉన్నారు. ఆవాసానికి



శాశ్వత భవనం లేనందున సమాజంలోని అందరి సహకారంతో నూతన భవనాన్ని నిర్మించుకోవడం జరుగుతుందని గౌరవనీయులు సిహెచ్. విద్యాసాగర్ రావు అన్నారు. వాల్మీకి ఆవాసాన్ని శనివారం మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు సందర్శించారు. (మహారాష్ట్ర మాజీ గవర్నర్) మాట్లాడుతూ.... ఆవాసము చదువుకొని అనేకమంది సమాజానికి ఆదర్శంగా ఉంటూ అనేకమంది వివిధ హోదాలలో స్థిరపడి సమాజానికి సేవ చేస్తునందుకు మరియు ఆవాస కమిటీ సేవాభారతి ని వారు అభినందించారు. నూతన భవన నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్, ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ దేవేందర్, విభాగ్ సహ కార్యవాహ గోనే భూమయ్య, బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు, ఆవాస కార్యదర్శి నందెల్లి మదన్ మోహన్ రావు, ఆవాస కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, సాయి మధుకర్ పాల్గొన్నారు.

## మానసాదేవిని దర్శించుకున్న నాయకులు

**చిగురుమామిడి డిసెంబర్ 10 ( ప్రజామంటలు):** దక్షిణ భారతదేశంలోనే రెండవది ఆయన తెలంగాణా రాష్ట్రంలో మొట్టమొదటి కరీంనగర్ జిల్లా



గన్నేర్వరం మండలం ఖాసింపేట గ్రామంలోని మహిమాన్వితగల శ్రీ స్వయంభూ మానసాదేవి అమ్మవారిని శనివారం దర్శించుకున్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు పొన్నం శ్రీనివాస్, మరియు లక్ష్మీచారిటబుల్ ట్రస్టు చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, మానసాదేవీ, అపురూప లక్ష్మీదేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలతోపాటు అర్చనలు, అభిషేకాలు మరియు 108 నాగప్రతిమ శివలింగాల ప్రదక్షణ అనంతరం వేదపండితుల ఆశీర్వాదంతో పాటు అమ్మవారి కండువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు వీరితోపాటు బిజెపి చిగురుమామిడి మండల ఉపాధ్యక్షులు కూన సంతోష్ కుమార్, ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు గట్టు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భోలక్ పూర్ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫ్రూట్స్ డే

**సికింద్రాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** భోలక్ పూర్ లోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం ఫ్రూట్స్ డే (పండ్ల దినోత్సవం) నిర్వహించారు. ఈసందర్భంగా నర్సరీ, ఎల్.కే.జీ, యూకేజీ స్టూడెంట్స్ కు




ఫ్రూట్స్ వలన శరీరానికి కలుగు మేలు, అందులో ఉండే విటమిన్స్ గురించి స్కూల్ టీచర్లు చక్కగా వివరించారు. పిల్లలతో పండ్ల వేషాధారణ చేయించి, పలు పండ్లను ముక్కలుగా చేసి వారికి రుచులు చూపిస్తూ, వాటి పేర్లు, ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ....జంక్ ఫుడ్, చాక్లెట్స్, కేకులు, కూల్ డ్రింక్స్ లాంటి వాటికి పిల్లలను దూరంగా ఉంచాలని, వాటికి బదులు వివిధ రకాల పండ్లను తినిపించాలని కోరారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల భోదన సిబ్బంది పాల్గొన్నారు.

## అత్మరక్షణకు కరాటే దోహదం

### విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా చీఫ్ మల్లిఖార్జున్ గౌడ్

**జనగామ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందని, కరాటే విద్యలో ప్రావీణ్యం పొంది దేశరక్షణకు యువత నడుం బిగించాలని విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లిఖార్జున్ గౌడ్ అన్నారు. శనివారం మల్లాపూర్ లోని అకాడమీ స్టేట్ ఆఫీస్ లో జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో జనగామకు




చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులకు పలు విభాగాలలో అర్హత పరీక్షలు నిర్వహించి ప్రావీణ్యం పొందిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికేట్లను అందజేశారు. అభిషేక్ పర్పుల్ బెల్ట్,అక్షిత్ మణివర్ధన్ బ్లూ బెల్ట్, చంద్రహాస్, రాజు, నిక్షిత్ మణి వర్ధన్, శ్రీధర్మశాస్త గ్రీన్ బెల్టులు సాధించగా, ప్రణయ్, స్వప్నిల్, బన్ని, మణి, వైష్ణవి, మణ్విత, స్రవంతి, భవ్య, మణ్విత, మణి బుద్విక్, మణి రణధీర్, సాకేత్, విరాట్, ఆరెంజ్ బెల్టులు, చాణక్య ఎల్లో బెల్టు సాధించారు. బెల్టులు సాధించిన విద్యార్థులను అకాడమీ జనగామ జిల్లా చైర్మన్ గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, మాస్టర్ సంతోష్, పట్టణ ప్రముఖులు అభినందించారు.

### స్నేహం అంటే సంతోషంలోనే కాదు

# బాధల్లోనూ మేమున్నాం

**స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రబృందం**

**జగిత్యాల డిసెంబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామానికి చెందిన రుద్ర అరుణ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి




చెందగా వారి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఆమె ముగ్గురు పిల్లలకు మృతురాలి సోదరుడు నవీన్ స్నేహితులు శనివారం రూ"30,000 నగదును చిన్నారులకు అందజేశారు. సహాయం చేయాలన్న మనసుంటే వయసుతో పనిలేదు. స్నేహం అంటే కేవలం సంతోషం లోనే కాదు బాధల్లోనూ సైతం మేమున్నాం అంటూ ఆ మిత్రుని అక్క కుటుంబానికి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇలాంటి యువకులు చేస్తున్న దాతృత్వానికి మృతురాలి బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

### టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ సెక్రటరీ

# చంద్రశేఖర్‌కు ఘన సన్మానం

**సికింద్రాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) స్టేట్ సెక్రటరీగా ఇటీవల ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ ఇ. చంద్రశేఖర్ ను బన్సీలాల్ పేట డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా




సన్మానించారు. శనివారం డివిజన్ లోని గాంధీ నగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చంద్రశేఖర్ ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన కలం పదునుతో ఎప్పుడు ఒక అడుగు ముందర ఉంటూ, నిబద్ధతతో జర్నలిజం వృత్తిలో కృషి చేస్తున్న చంద్రశేఖర్ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లం రమేష్, డాక్టర్ శివకుమార్ లాల్, ఏబీ వేదప్రకాశ్, సీపీ శంకర్, ఐతే చిరంజీవి, పార్శి మహేశ్, పి శ్రీహరి, శ్రీ రాజేశ్వర్, డి. శ్రీనివాస్, వి.ఎస్. నారాయణ, బి. యాదగిరి, ఎండి అశ్వక్, ఎం. దశరథ్, పి. దుర్గేష్, పి. రాజేందర్, టి. రాజేంద్ర, ఎం.ఎం. రాజు, జి. లక్ష్మణరావు పాల్గొన్నారు.

### వి.ఎస్.ఎఫ్. ఆధ్వర్యంలో అంతర్జాతీయ

# మానవ హక్కుల దినోత్సవం

**జనగామ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా బిసి గురుకుల పాఠశాలలో వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంఢ్ర ప్రవీణ్ అధ్యక్షతన "అంతర్జాతీయ మానవ హక్కుల




దినోత్సవం" నిర్వహించారు. ముఖ్య అతిదులుగా జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి , జెవిఎస్ఎఫ్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సుల్తాన్ రాజా పాల్గొని దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ రాష్ట్ర సాధన ద్వారా మన హక్కులు కపడుకొగలుగుతున్నమని,గ్రామాల్లో ఉన్న ముడాచారాలు ప్రాలద్రోలేది చదువుకున్న విద్యార్థులు మాత్రమే అని తెలిపారు. చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్షులు మంగళంపల్లి రాజు, జిల్లా నాయకులు అనిల్ చౌహాన్, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ అనిత, అన్వేష్, బింగి నర్సింహులు, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉర్రూతలూగిస్తున్న

# చిల్లా చిల్లా సాంగ్

తమిళ స్టార్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'వాలి', 'ప్రియురాలు పిలిచింది', 'గ్యాంబ్లర్' వంటి సినిమాలతో తెలుగులో మంచి క్రేజ్ ఏర్పరుచుకున్నాడు. ఈయన నటించిన సినిమాలు తమిళంతో పాటు తెలుగులోనూ ఏకకాలంలో విడుదలవుతుంటాయి. ఈ ఏడాది 'వలిమై'తో మంచి విజయం సాధించిన అజిత్.. ప్రస్తుతం అదే జోష్‌తో 'తునివు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమౌవుతున్నాడు. హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లకు విశేష స్పందన వచ్చింది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు ఇటీవలే చిత్రబృందం తెలిపింది. రిలీజ్ టైమ్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ అప్‌డేట్లను స్టార్ట్ చేశారు. ఈ చిత్రంలోని 'చిల్లా చిల్లా' సాంగ్‌ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. లేటెస్ట్‌గా విడుదలైన ఈ పాట ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. జిబ్రాన్ కంపోజింగ్, అనిరుధ్ గాత్రం ఫ్యాన్స్‌ను ఉర్రూత లూగిస్తుంది. ఒక్క పాటతో చిత్ర యూనిట్ సినిమాపై విపరీతమైన బజ్ క్రియేట్ చేశారు. ఇప్పటివరకు ఈ సాంగ్ 82లక్షల వ్యూస్ సాధించింది. ఇక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో అజిత్ నెగెటీవ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే రిలీజైన అజిత్ లుక్స్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులోనూ రిలీజ్ కానుంది. త్వరలోనే చిత్రబృందం తెలుగు డబ్బింగ్ పనులు స్టార్ట్ చేయనున్నట్లు తెలుస్తుంది. తెలుగులో ఈ మూవీ 'తెగింపు' పేరుతో రిలీజ్ కానుంది.

### హరిహరవీరమల్లులో

# మల్లయోధుడిగా పవన్

పవన్ కళ్యాణ్‌కు మార్షల్ ఆర్ట్స్ అంటే చిన్నప్పటి నుండి మక్కువే అన్న విషయం తెలిసిందే. చిన్నప్పుడు ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కూడా తీసుకున్నాడు. పవన్ మొదటి సినిమా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' నుండి 'జానీ', 'తమ్ముడు', 'ఖుషీ' వంటి పలు సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్‌లో తన ప్రతిభ చూపించాడు. ఇక ఇదే ప్రధానంశంగా పవన్ 'జానీ' సినిమాను స్వీయ దర్శకత్వంలో రూపొందించిన విషయం తెలిసిందే. సినిమా ఫలితం ఎలా ఉన్నా మార్షల్ ఆర్ట్స్‌లో తను ఎంత ప్రవీణ్యుడో ప్రేక్షకులకు తెలిసేలా చేశాడు. ఇదిలా ఉంటే తాజాగా మార్షల్ ఆర్ట్స్‌పై పవన్ చేసిన ట్వీట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' సినిమా చేస్తున్నాడు. క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపకుంటుంది. ఈ చిత్రంలో పవన్ మల్లయోధుడిగా కనిపించనున్నాడు. ఈ క్రమంలో కత్తిసాము, గుర్రపు స్వారీ వంటి అంశాలపై పట్టు తెచ్చుకున్నాడు. కాగా తాజాగా ఈ సినిమా కోసం మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్‌ను మొదలు పెట్టాడు. దీనికి సంబంధించిన ఫోటోను పోస్ట్ చేస్తూ రెండు దశాబ్దాల తర్వాత మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్‌ను ప్రారంభించానని తెలిపాడు. పవన్ షేర్ చేసిన ఫోటో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతుంది. పదిహేడవ శతాబ్దం నాటి మొఘలాయిలు, కుతుబ్‌షాహీల కాలం నాటి కథాంశంతో ఈ



చిత్రం రూపొందుతుంది. పవన్‌కు జోడీగా నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రిలు నటిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ. దయాకర్ రావు నిర్మిస్తున్నాడు. ఎమ్. ఎమ్ కీరవాణి సంగీతం అందిస్తున్నాడు. ఇటీవలే రిలీజైన గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది.

# గడ్డమే అడ్డంగా మారింది

### షంషేరా ఫెయిల్యూర్‌పై రణ్‌బీర్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్‌కు ఉత్తరాదితో పాటు దక్షిణాదిన కూడా మంచి క్రేజ్ ఉంది. 'సంజు' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రణ్‌బీర్ దాదాపు నాలుగేళ్లు గ్యాప్ తీసుకుని ఇటీవలే 'షంషేరా', 'బ్రహ్మాస్త్ర' వంటి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను పలకరించాడు. అయితే ఈ రెండు సినిమాల్లో బ్రహ్మాస్త్ర ఘన విజయం సాధించగా.. షంషేరా మాత్రం డిజాస్టర్‌గా మిగిలింది. కనీసం బడ్జెట్‌లో పావువంతు కూడా కలెక్షన్‌లు సాధించలేకపోయింది. కాగా తాజాగా ఈ సినిమా ఫలితంపై రణ్‌బీర్ స్పందించాడు. షంషేరా మూవీని ఎంతో కష్ట పడి చేసినట్లు తెలిపాడు. అయితే ఈ సినిమా డిజాస్టర్‌కు గడ్డం కూడా కారణమని తెలిపాడు. ఈ సినిమాలో రణ్‌బీర్ రగ్గుడ్ గడ్డంతో కనిపిస్తాడు. అయితే ఆయన ఈ మూవీ కోసం గడ్డం పెంచకుండా, ఆర్టిఫీషియల్ గడ్డం పెట్టుకున్నాడు. అది సినిమాలో క్లియర్‌గా కనిపిస్తుంది. ముఖ్యంగా ఎండలో వచ్చే సీన్స్‌లో అది కృత్రిమ గడ్డం అని క్లియర్ కట్‌గా తెలుస్తుంది. ఇదే విషయం రివ్యూల్లో, సోషల్ మీడియాలో రిలీజ్ టైమ్‌లో తెగ వైరల్ అయింది. నిజానికి ఈ సినిమా ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉంది. కానీ పలు కారణాల వల్ల పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. దాంతో ప్రేక్షకులు ఈ మూవీ ఉన్న విషయమే మర్చిపోయారు. ఈ సినిమాకు ప్రమోషన్‌లు కూడా పెద్దగా చేయలేదు. అంతేకాకుండా అప్పటికి 'బ్రహ్మాస్త్ర'పై బాగా హైప్ వచ్చింది. అంత హైప్‌లో ఉన్న జనాలకు ఈ మూవీ కనెక్ట్ కాలేకపోయింది. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ ఈ సినిమా రిలీజైంది. ఇక ఇక్కడ కనీసం పోస్టర్‌ల ఖర్చు కూడా రికవరీ చేయలేకపోయింది. ఇక ప్రస్తుతం రణ్‌బీర్ 'లవ్ రంజన్'



సినిమా చేస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. దీనితో పాటు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'యానిమల్' చేస్తున్నాడు. రష్మిక హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.

## పెళ్లి పీటలు ఎక్కుతున్న వెంకీ అట్లూరి

ప్రస్తుతం ఇండస్ట్రీలో వరుసగా పెళ్లి బాజలు మోగుతున్నాయి. ఉత్తరాది నుండి దక్షిణాది వరకు పలువురు సెలబ్రెటీలు పెళ్లి చేసుకుని కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్నారు. రణ్‌బీర్-అలియాల పెళ్లి నుండి నయనతార-విఘ్నేష్ శివన్, నాగ శౌర్య, హన్సిక, మంజిమా మోహన్, అధితి వంటి



పలువురు స్టార్‌లో పెళ్ళి చేసుకున్నాడు. ఇక ఇప్పుడు వీరి బాటలోనే టాలీవుడ్ యంగ్ దర్శకుడు పెళ్ళికి సిద్ధమవుతున్నాడు. 'స్నేహగీతం' సినిమాతో హీరోగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి.. 'తొలి ప్రేమ' సినిమాతో దర్శకుడిగా మారాడు వెంకీ అట్లూరి. మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత అఖిల్‌తో 'మిస్టర్ మజ్ను', నితిన్‌తో 'రంగ్‌దే' సినిమాలు తెరకెక్కించాడు. ప్రస్తుతం ఈయన ధనుష్‌తో సార్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఇదిలా ఉంటే వివాహ బంధంలోకి అడుగుపెడుతన్నట్లు ప్రకటించాడు. శుక్రవారం ఈయన ఎంగేజ్‌మెంట్ ఘనంగా జరిగింది. దీనికి సంబంధించిన ఫోటోలను వెంకీ అట్లూరి ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. ఈ వేడుకగా ప్రముఖ నిర్మాత స్వప్న దత్ హాజరయ్యారు. ఆమెతో పాటు ఇండస్ట్రీకి చెందిన పలువురు సెలబ్రెటీలు ఎంగేజ్‌మెంట్ వేడుకకు వచ్చినట్లు తెలుస్తుంది. అయితే వెంకీ తన సతీమణి గురించి ఎలాంటి విషయాలు వెల్లడించలేదు.

### ఈ నెలాఖరులో

## పట్టాలకెక్కనున్న ఖుషి

'లైగర్' తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఖుషి'. సమంత హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నాడు. నిన్ను కోరి, మజిలీ లాంటి లవ్ స్టోరీస్‌తో ఆకట్టుకున్న శివ.. విజయ్, సమంత జంటతోనూ ఓ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ తీస్తున్నాడు. సమంత హెల్త్ ఇష్యూస్‌తో ఈ మూవీ షూటింగ్‌కి బ్రేక్ పడింది. అయితే డిసెంబర్ లాస్ట్ వీక్ నుండి తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా 'మయోసైటిస్'కు ట్రీట్మెంట్ తీసుకుంటోన్న సమంత.. డిసెంబర్ ఎండింగ్‌కు కొంత క్యూర్ అయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే అరవై శాతం పైగానే షూటింగ్ పూర్తయింది కనుక వీలయినంత త్వరగా మిగతా షెడ్యూల్స్ పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్‌లో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. మరోవైపు షూటింగ్‌కి గ్యాప్ రావడంతో కొత్త కథలు వినడంపై ఫోకస్ పెట్టాడు విజయ్. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో ఓ సినిమా తెరకెక్కనుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ డిస్కషన్స్ జరుగుతున్నాయి. దాదాపుగా ఇదే విజయ్ తర్వాతి సినిమా కానుంది.




### హుస్నాబాద్ సబ్ కోర్టు

# ఏర్పాటు నా ప్రాధాన్యం

**ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**హుస్నాబాద్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ 20 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదుల దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే సతీష్ కుమార్ సందర్శించారు. హుస్నాబాద్ లో సబ్ కోర్టు ఏర్పాటు కోసం కృషి చేస్తున్నానని న్యాయవాదులకు హామీ ఇచ్చి, నిమ్మరసం అందించి దీక్షను



విరమింపజేయించారు. ప్రజల సౌకర్యం కోసం సబ్ కోర్టు ఏర్పాటు చెయ్యాలని న్యాయవాదులు చేస్తున్న దీక్ష న్యాయమైనదేనని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. సబ్ కోర్ట్ ఏర్పాటు విషయమై మంత్రి హరీష్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి లతో చర్చిస్తున్నట్లు తెలిపారు. మనకు కావలసిన సబ్ కోర్టు ఏర్పాటు కోసం తను వందకు వంద శాతం కృషి చేస్తానన్నారు. హుస్నాబాద్ లో సబ్ కోర్టు ఏర్పాటు విషయాన్ని ఈ మధ్యకాలంలో హనుమకొండకు వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు కూడా సాలుకూలంగా స్పందించారన్నారు. అటు న్యాయపరంగా, ఇటు రాజకీయపరంగా హుస్నాబాద్ లో సబ్ కోర్టు ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నామని, దానికి కొంత సమయం పడుతుందన్నారు. తన నియోజకవర్గానికి అడిషనల్ కోర్టు వస్తుందంటే తనకు కూడా సంతోషమేనని ఆ దిశగా తాను తప్పకుండా కృషి చేస్తానన్నారు.

# బూరం రమక్క యాది సభ

**మల్లాపూర్ డిసెంబర్ 10 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలో కుల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరం అభినవ్ జీవిత సహచరి బూరం రమక్క గత కొంత కాలంగా లివర్ క్యాన్సర్ తో బాధపడుతూ ఇటీవల మరణించారు. కుల నిర్మూలన పోరాట సమితి ఎర్పాటు చేసిన వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన బూరం అభినవ్ తో



ప్రత్యక్షంగా, పరోక్షంగా బూరం రమక్క దాదాపుగా 25 సంవత్సరాలు అనేక సామాజిక పోరాటాల్లో పాల్గొంది. సంఘంలో సమాజిక ఉద్యమకారులకు ఎందరికో అన్నం పెట్టి ఆకలి తీర్చిన తల్లి గా, ఎందరికో ఆదర్శంగా,స్ఫూర్తి గా ఉద్యమాల తల్లిగా నిలిచింది, వారితో కలిసి ఉద్యమాలలో పాల్గొన్న అనేక సంఘాల నాయకులు రమక్కను యాది చేసుకోవడానికి, మరియు బూరం అభినవ్ ని పరామర్శించి దైర్యం ఇవ్వడానికి మల్లాపూర్ వచ్చారు. ఈ కార్యక్రమానికి కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జయరాజ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం సార్, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత మేడం, మార్వడి సుదర్శన్, యంఆర్పియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్, జన నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు జాన్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాద్యాయులు పురుషోత్తం, రాజేందర్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ మరియు అనేక సంఘాల జిల్లా అధ్యక్షులు, నాయకులు, కళాకారులు, బందు మిత్రులు పాల్గొన్నారు.

## అమెరికాలో సేదదీరుతున్న ఎన్టీఆర్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి విహారానికి వెళ్లారని తెలుస్తోంది. కుమారులు అభయ్ రామ్ భార్గవ్ రామ్‌తో కలిసి ఎయిర్ పోర్టులో స్టైలిష్‌గా నడిచి వెళ్తున్న ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నారు. నెల రోజులపాటు ఎన్టీఆర్ ట్రిప్‌కి వెళ్లినట్లు సన్నిహితుల నుంచీ సమాచారం. దీన్ని బట్టి ఎన్టీఆర్ కొత్త ఏడాదికి అక్కడే వెల్‌కమ్ చెప్పనున్నారు. సంక్రాంతి పండుగకు ముందు తారక్ ఇండియా రానున్నారు. జనవరి మూడోవారం తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న చిత్రం షూటింగ్‌లో పాల్గొనే ఎ÷-లాన్‌లో ఉన్నారట తారక్. జనతా గ్యారేజ్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. ఎన్టీఆర్‌కు 30వ సినిమా. తారక్ అభిమానులను, ప్రేక్షకులను మెప్పించేలా కొరటాల శివ (ఐనీసజీబిజ్జీ÷జీ బరతిలజీ)పవర్‌ఫుల్ కథను సిద్ధం చేశారట. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధా ఆర్ట్స్ పతాకాలపై కొరటాల శివ సన్నిహితుడు మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ .కె నిర్మిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. దీనికి 'దేవర' టైటిల్ ఖరారు చేసినట్లు సోషల్ మీడియాలో వార్తలొచ్చాయి. ఆ వార్తల్లో నిజం లేదని చిత్ర వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి.

### దశరథ్ దర్శకత్వంలో

# 'లవ్ యూ రామ్'

సంతోషం, మిస్టర్ పర్ఫెక్ట్ లాంటి ఫ్యామిలీ ఓరియెంటెడ్ సినిమాలతో దర్శకుడిగా ప్రూవ్ చేసుకున్న దశరథ్.. కథను అందిస్తూ, నిర్మాతగా పరిచయమవుతున్న చిత్రం 'లవ్ యూ రామ్'. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు. డివై చౌదరి దర్శకుడు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, దర్శకుడు హరీష్ శంకర్ లాంచ్ చేశారు. హరీష్ శంకర్ మాట్లాడుతూ 'నార్వేలో షూట్ చేసిన ఈ సినిమా విజువల్స్ చాలా రిచ్‌గా ఉన్నాయి. దశరథ్ గారి స్టయిల్‌లో డైరెక్టర్ చౌదరి ఎక్కడా బోర్ కొట్టకుండా చాలా ఎంటర్ టైనింగ్‌గా తీశారు.ఇందులో దశరథ్ ఓ పాత్ర కూడా పోషించారు. తప్పకుండా సక్సెస్ సాధిస్తుందనే నమ్మకం ఉంది' అన్నాడు. యంగ్ టాలెంట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు దశరథ్.? తమకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్ చెప్పారు హీరో రోహిత్, హీరోయిన్ అపర్ణ. ఈ సినిమాకి హరీష్ శంకర్ విలువైన సూచనలు ఇచ్చాడని చెప్పాడు డివై చౌదరి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com